ప్రజాశక్తి
శుక్రవారం 21 జూన్ 2024
5
కర్నూలు

మాట్లాడుతున్న స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇడి సబీహా పర్వీన్

వాలంటీర్ల భవితవ్యం.. ప్రశ్నార్థకం...

- వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి హామీ - ఖరారు కాని విధివిధానాలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న వాలంటీర్ల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది. కొందరు వాలంటీర్లు ఎన్నికలకు ముందు రాజీనామా చేయడం, వాలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి హామీ ఇవ్వడంతో ప్రభుత్వ అడుగులు ఎలా ఉండబోతున్నాయన్న దానిపై గందరగోళం నెలకొంది. వాలంటీర్ల వ్యవస్థకు సంబంధించి ఇంకా విధివిధానాలను ప్రభుత్వం ఖరారు చేయకపోవడంతో వాలంటీర్లలో ఆయోమయం నెలకొంది...

ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి ఓటమి చవి చూడటంతో గ్రామ వాలంటీర్ల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు విధుల నుంచి తాత్కాలికంగా తప్పుకోవాలని షరతు విధించడంతో ఇదే అదనుగా వైసిపి నాయకులు వాలంటీర్ల భవిష్యత్తుతో ఆటలాడుకున్నారు. వారిని గోతిలోకి నెట్టారు. వైసిపి నేతలు వాలంటీర్లను నియమించడంతో వారు చెప్పిందే తడవుగా రాజీనామాలు చేశారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పుడు సచివాలయ వ్యవస్థలో భాగంగా వాలంటీర్ల నియామకాలు చేపట్టి పథకాలను నేరుగా ప్రజలకు అందజేశారు. అయితే ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వాలంటీర్ల పరిస్థితి అయోమయంగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో కర్నూలు జిల్లాలో 7113 మంది వాలంటీర్లు ఉండగా 1116 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. నంద్యాల జిల్లాలో 7165 మంది వాలంటీర్లు ఉండగా 2636 మంది రాజీనామా చేశారు. పట్టణ ప్రాంతాలకు సంబంధించి కర్నూలు జిల్లాలో 3341 మంది వాలంటీర్లు ఉండగా 497 మంది రాజీనామా చేశారు. నంద్యాల జిల్లాలో 1986 మంది వాలంటీర్లు ఉండగా 557 మంది వాలంటీర్లు రాజీనామా చేశారు. ప్రస్తుతం టిడిపి అధికారంలోకి రావడంతో వారి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారింది. నాయకుల మాట నమ్మి రాజీనామా చేశామని పలువురు వాలంటీర్లు ఆవేదన వ్యక్తం చేశారు. రాజీనామా చేయని వాలంటీర్లు సైతం.. కాగా ప్రస్తుతం రాజీనామా చేయని వాలంటీర్లు సైతం భవిష్యత్తుపై మదనపడుతున్నారు. కూటమి ప్రభుత్వం వాలంటీర్లను నియమిస్తున్న తరుణంలో తమకు అవకాశం లభిస్తుందో లేదో అని వాలంటీర్లు లోలోన ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తిరిగి తమకు అవకాశం కల్పిస్తుందని వారంతా ఆశగా ఎదురు చూస్తున్నారు. నూతన ప్రభుత్వం వాలంటీర్లకు డిగ్రీ అర్హత ప్రామాణికంగా తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒక్కొక్కరికి రూ.పది వేల వేతనంతో పాటు గణనీయంగా వాలంటీర్లను తగ్గించే విధంగా ఆలోచన చేస్తున్నట్లు తెలిసింది. వాలంటీర్ల సేవలను మండలవ్యాప్తంగా వినియోగించుకునేందుకు ప్రభుత్వం విధి విధానాలు రూపొందిస్తున్నట్లు సమాచారం. వాలంటీర్ల నియామకానికి విధివిధానాలు ఖరారయ్యే వరకూ ఎవరిని ఈ మేరకు నియమిస్తారనేది వేచి చూడాల్సిందే.

పింఛన్ల పంపిణీపై అనిశ్చితి

వాలంటీర్ల నియామకానికి విధివిధానాలు ఖరారు కాకపోవడంతో ప్రభుత్వం అందించే ఎన్‌టిఆర్ భరోసా పింఛన్లు జులై నెలలో ఎలా పంపిణీ చేస్తారనే అనిశ్చితి నెలకొంది. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో వేస్తారని కొందరు చెబుతుండగా వాలంటీర్ల ద్వారా పంపిణీ చేసే అవకాశం ఉందని మరికొందరు చెబుతున్నారు. అయితే అధికారులు మాత్రం ఇప్పటి వరకూ తమకు ఎలాంటి ఉత్తర్వులు రాలేదని, ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రావాల్సి ఉందని చెబుతున్నారు.

ఆవాజ్ ఆధ్వర్యంలో

సామూహిక వివాహాలు

- పేద ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలి
- స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇడి సబీహా పర్వీన్

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

పేద ముస్లింలు సామూహిక వివాహాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇడి సబీహా పర్వీన్ కోరారు. గురువారం కర్నూలు జిబి ఫంక్షన్ హాల్ లో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక వివాహాలు నిర్వహించారు. అవాజ్ కమిటీ అధ్యక్ష ,కార్యదర్శులు పి .ఇక్బాల్ హుస్సేన్, ఎస్ఎండి .షరీఫ్, మదీనా కాలేజ్ కరస్పాండెంట్, ఎం. మహమూద్ పాషాలు పాల్గొన్నారు. పేద ముస్లిం యువతి యువకులకు ఆవాజ్ కమిటీ గత 16 సంవత్సరాలుగా, ఈ యొక్క సామూహిక వివాహాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్టేట్ మైనారిటీఫైనాన్స్ కార్పొరేషన్ ఇ డి సబీహా పర్వీన్ మాట్లాడుతూ గతంలో అల్ హజ్ అబ్దుల్ గఫూర్ అండ్ ఖమ్రుణ్ణిస బేగం, పూర్ గర్ల్స్ మ్యారేజ్ అసోసియేషన్ వారి తరపున నిర్వహించే వారిని అన్నారు. వారు ఈ మధ్యకాలంలో చనిపోవడంతో ఈ పెళ్లిళ్లు ఆపకూడదనే ఉద్దేశంతో ఆవాజ్ కమిటీ నగర అధ్యక్షులు పి.ఇక్బాల్ హుస్సేన్, మదీనా కాలేజ్ కరస్పాండెంట్ మహమూద్ పాషా వారి ఆర్థిక సహాయంతో సామూహిక వివాహాలు నిర్వహించినట్లు, తెలిపారు. రాబోవు కాలంలో ఇంకా పెద్ద సంఖ్యలో వివాహాలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, పేద ముస్లిం లు సద్వినియోగం చేసుకోవాలనికోరారు. ఈ వివాహాలకు దాతలు కూడా ముందుకు వచ్చి ఆవాజ్ కమిటీ వారికి సహాయ సహకారాలు అందించాలని, ప్రభుత్వం కూడా ఇటువంటి సహకారం. ఉండాలని నిర్వహకులు నూతన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా వధూవరులకు బీరువా,పట్టే మంచం, జెహెజ్ (వంట సామాగ్రి) తో పాటు అమ్మాయికి పట్టీలు, ఉంగరం, అబ్బాయికి చేతి గడియారం అందించారు. ఈ వివాహాల కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నగర ఉపాధ్యక్షులు, సయ్యద్ హుస్సేన్ అహ్మద్ ,చోటు భాయ్, అబ్దుల్ దేశాయ్ ,అబ్దుల్ నయీమ్, షేక్షావలి, మహబూబ్ బాషా, హిందీ కాలేజ్ ప్రిన్సిపాల్ నిసార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు. ఈ వివాహాలను నాయబ్ సయ్యద్ సలీంపాషా నిర్వహించారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆవాజ్ కమిటీ తరపున అభినందనలు తెలిపారు.

మొక్కల పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

మొక్కల పెంపకంతో పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ అమర్నాథ్ రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి పేర్కొన్నారు. గురువారం ఓర్వకల్ మండలంలోని పలు గ్రామాల్లో మొక్కల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టారు. గుట్టపాడు గ్రామంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు , గ్రామ సర్పంచి మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఓర్వకల్ మోడల్ స్కూల్ ప్రాంతంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు అమర్నాథ్ రెడ్డి, ఎంపిడిఒ మల్లీశ్వరి పాల్గొన్నారు. హుసేనాపురం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచి గోవర్ధన్, అన్న టిడిపి నాయకులు పెద్ద స్వామి పాల్గొని మొక్కలను నాటారు. సోమయాజుల పల్లె , తిప్పాయపల్లె గ్రామాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలను నాటి భావి తరాల భవిష్యత్తును కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎపిడి లక్ష్మన్న ,మండల విద్యాశాఖ అధికారి ఓంకార్ యాదవ్, ఎపిఒ ఇతర అధికారులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న అధికారులు

విద్యతోనే గిరిజనుల అభివృద్ధి

- ఎస్‌టి కమిషన్ సభ్యులు వాడిత్య శంకర్ నాయక్

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

విద్యతోనే గిరిజనుల అభివృద్ధి జరుగుతుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాముఖ్యం ఇస్తుందని , గిరిజనుల అభివృద్ధికి జిల్లా అధికారులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యులు వాడిత్య శంకర్ నాయక్ పేర్కొన్నారు. గురువారం సాయంకాలం స్థానికస్టేట్ గెస్ట్ హౌస్‌లో ఎపిస్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ సభ్యులు వాడిత్య శంకర్‌నాయక్ పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ...మన రాష్ట్ర ప్రభుత్వం గిరిజన ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి గిరిజనులను అభివృద్ధి పదంలో నడిపించడం చేస్తుందన్నారు. తన జిల్లా పర్యటన సందర్భంగా గిరిజన ప్రజల నుండి కొన్ని విజ్ఞాపనలు వచ్చాయని ముఖ్యంగా జిల్లాలోని గిరిజన సంక్షేమ భవనాలను గురించి, గురుకుల పాఠశాల గురించి, మారుమూల ప్రాంతాల్లోని గిరిజనుల గ్రామాలలో ప్రాథమిక మౌలిక వసతులను గురించి వచ్చాయని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో గిరిజనులకు సొంత స్కూల్ భవనాలు , హాస్టల్ భవనాలు ఇంకా అవసరం ఉన్నదని వాటిని ప్రభుత్వం ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి జిల్లాలో చాలామంది గిరిజనుల పిల్లలు డిగ్రీ స్థాయి వరకు చేరుకోలేకపోతున్నారని, కావున ఆ పిల్లలందరినీ డిగ్రీ స్థాయి వరకు చదివించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవాలన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాల లో గిరిజనులకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల ఖాళీలు చాలా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలన్నారు. వారికి రావలసిన ప్రమోషన్లు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన గ్రామాలలో ఉపాధి హామీ పనులు పక్కగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని , గిరిజనులు సాగు చేసుకుంటున్నా భూములపై వారికి హక్కు కల్పించాలని గిరిజనులు కోరుకుంటున్నారని తెలిపారు.

మాట్లాడుతున్న శంకర్ నాయక్

మేనేజర్‌ను సన్మానిస్తున్న అధికారులు

పశుసంవర్ధక శాఖ గెజిటెడ్ ఆఫీస్ మేనేజర్‌గా జవహర్ లాల్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

కర్నూలు జిల్లా పశుసంవర్ధక శాఖ జెడి కార్యాలయానికి ఉద్యోగోన్నతిపై వచ్చిన వి. జవహర్‌లాల్ ను ఎపి నాన్ గ్రాడ్యుయేట్ వెటర్నరీయన్స్ ఫెడరేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా చైర్మన్ జి.వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉద్యోగులందరూ గురువారం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ఉద్యోగుల సర్వీసు సమస్యలను , గ్రామీణ పాడి రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను చేరవేయడంలో అందరి సహకారంతో ముందుకు వెళ్దామన్నారు. ఈ కార్యక్రమంలో జెవిఒ, విఎల్ఒ అసోసియేషన్ కార్యదర్శి ఎస్.రంగన్న ,వై.జనార్దన్ రెడ్డి ,కె. బాబు రావు, ఎఎండి యూసుఫ్ , జెవిఒలు ఎంసీ గంగా, ఆదినారాయణమ్మ,, సులోచన సుధాకర్, శ్రీరాములు, ఎల్ఎస్ఎ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జిసి సుబ్బరాయుడు, అసోసియేట్ ప్రెసిడెంట్ పి.సుధాకర్, లక్ష్మీదేవిశ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

నర్సింగు విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ సునీల్ యాదవ్

మెడికవర్ హాస్పటల్స్‌లో 'ఎమర్జెన్సీ వర్క్ షాప్'

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికవర్ హాస్పిటల్స్‌లో గురువారం ఎమర్జెన్సీ వర్క్‌షాపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపన్యాసకుడు ఎమర్జెన్సీ మెడిసిన్ కన్సల్టెంట్ డాక్టర్ సునీల్ యాదవ్ ఎమర్జెన్సీ మెడిసిన్, మెడికవర్ హాస్పుటల్స్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వై.మహేశ్వరెడ్డి , మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది తో పాటు, వీక్షకులు దాదాపు 200 మెడికల్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ వర్క్ షాప్ ముఖ్య ఉద్దేశం ఎబిజి(ఆర్టెరీల్ బ్లడ్ గ్యాస్), డిఫైబ్రిలేటర్,కార్డియాక్ అరితేమియాస్ పై అవగాహన కల్పించారు. ఈ అవకాశాన్ని అందించిన మెడికావర్ హాస్పిటల్ యాజమాన్యానికి అందరు కృతజ్ఞతలు తెలిపారు. వైస్ ప్రసిడెంట్ డాక్టర్ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నర్సింగ్ విద్యార్థులు ఈ వర్క్ షాపునకు హాజరు అయినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే హాస్పిటల్ భవిషత్తులో ఉద్యోగాలకు మెడికవర్ హాస్పిటల్స్ అవకాశాన్ని ఇస్తుందని తెలిపారు



నెంబర్ 2 హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి-పత్తికొండ

పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ బాలుర వసతిగృహం నెంబర్ 2 ను సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె. బాబు ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈనెల 14న హాస్టళ్లలో సీట్ల కొరత అనే కథనం ప్రజాశక్తి ప్రచురించడం పాఠకులకు విధితమే. శుక్రవారం సహాయ సాంఘిక సంక్షేమ అధికారి కె. బాబు మాట్లాడుతూ ప్రభుత్వ బాలుర వసతి గృహంలోని మౌలిక సదుపాయాలను, విద్యార్థుల సీట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు భోజన విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పత్తికొండ ప్రాంతంలో బీసీలు అధికంగా ఉండడం వాస్తవం. విద్యార్థుల సీట్ల విషయంలో జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. వసతి గృహంలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వెంకట్ రాములు, రమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

పత్తికొండ ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి

ప్రజాశక్తి-పత్తికొండ

ప్రజలకు మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ ఉద్యోగులకు గుర్తింపు వస్తుందని పత్తికొండ ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి పేర్కొన్నారు. గురువారం పత్తికొండ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మాధవరావు అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను సత్వరమే పరిష్కరించే దిశగా ముందుకెళ్లాలన్నారు. ప్రభుత్వ సేవలు ఎప్పటికప్పుడు ప్రజలకు అందించినప్పుడు మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఏవైనా రెవెన్యూ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే పరిష్కరించే దిశగా ముందుకెళ్తారని అన్నారు. మంజూరైన పొలం పాస్ పుస్తకాలను మహిళకు అందజేశారు. రెవెన్యూ సిబ్బంది డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మికాంత్ రెడ్డి, బాబు ,వీరమ్మ, తిమ్మయ్య, మల్లికార్జున, పటేల్, నాగేంద్ర, సందీప్ పాల్గొన్నారు.

భూమి పాస్‌బుక్కులను పంపిణీ చేస్తున్న ఆర్‌డిఒ రామలక్ష్మీ

ప్యాన్లు, ట్యూబ్‌లైట్లు అందజేస్తున్న నాయకులు

విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలి

ఎస్సి, ఎస్టి గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఎస్సి, ఎస్టి గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సాంఘిక సంక్షేమ శాఖ బాలికల హాస్టల్ వార్డెన్ బెన్నమ్మ అభ్యర్తన మేరకు బాలికలు చదువుకొనుటకు రూ.25000 ఖర్చుతో పది ఫ్యాన్లు , 15 ట్యూబ్ లైట్స్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా జనరల్ సెక్రటరీ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హరిదాస్, ఈరన్న మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకోవాలని తమ అసోసియేషన్ ద్వారా విద్యార్థుల చదువుకు తోడ్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో బాలికల సంరక్షణ చాలా అవసరమని, వారి ఉన్నతికి ఎప్పటికి తమ సంఘం తరుపున సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు కిష్టన్న ,జిల్లా ఆరోగ్య శాఖ అధ్యక్షుడు కరుణానిధి ,రిటైర్డ్ సూపరిడెంట్ ఇంజినీర్ సురేంద్రనాథ్, రిటైర్డ్ జెడి చిన్న నారాయణ ,రిటైర్డ్ డిఎఒ రామయ్య , ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొని అక్కడ ఉన్న బాలికలకు వారి చదువుల గురించి సలహాలు సూచనలు చేశారు.

రవీంద్ర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు అబాస్ నగర్ లోని రవీంద్ర విద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు కర్నూలు ఒలంపిక్ డిస్టిక్ అసోసియేషన్ నిర్వహించిన జిల్లా స్థాయి ఆటల పోటీలలో రవీంద్ర విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. రవీంద్ర బాలికల పాఠశాల అండర్ 17 బాలికల విభాగంలో వాలీబాల్‌లో గోల్డ్ మెడల్ కైవసం చేసుకున్నారు. యోగా పోటీలలో సి.సాకేత్, ఐదవ తరగతి, గోల్డ్ మెడల్ అండర్ 12. ,సి.లిఖిత్, గోల్డ్ మెడల్ అండర్ 14, ఏడవ తరగతి చెస్ పోటీలలో జి. శ్రీరామ్, 8వ తరగతి, సిల్వర్ మెడల్ కైవసం చేసుకున్నారు. పాఠశాల వారు ఈ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. కార్యక్రమానుద్దేశించి రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జిల్లా స్థాయి ఆటల పోటీలలో ప్రతిభ కనబరిచినందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇదేవిధంగా వారు అహర్నిశలు కష్టపడితే ఉన్నత శిఖరాలకు ఎదగగలరని రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచాలని ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. యోగాను రోజువారి దినచర్యలో చేర్చుకోవడం వలన సగటు మనిషి మానసికంగా బలంగా ఉండగలరని చెప్పారు. ఈ అభినందన సభలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య

ఘనంగా రెవిన్యూ దినోత్సవం

ప్రజాశక్తి-సి బెళగల్

సిబెళగల్ లోని రెవిన్యూ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని తహశీల్దార్ అనుపమ ఆదట్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆమె ముందుగా మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలోనే రెవిన్యూ వ్యవస్థ పుట్టిందని ఆదాయం, కులం, మరణం, జననం, ధ్రువపత్రాలు, రైతులకు, ప్రజలకు, విద్యార్థులకు కీలకపరమైన సేవలు అందించుటలోను, న్యాయసలహాలు, భద్రత, ఆహార భృతి, వంటివన్ని రెవిన్యూలోనే ప్రత్యక్ష సేవలు అందుకుంటున్నారని పేర్కొన్నారు. ఉద్యోగవిరమణ పొందిన రెవిన్యూ అధికారులకు, సిబ్బందికి ఘనంగా సన్మానించారు.

నీట్ పరీక్షలపై విచారణ జరిపించాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-మద్దికేర

నీట్ పరీక్షల అవకతవకలపై విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ అన్నారు. బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మద్దికేర మండల కమిటీ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. పరీక్షలు నిర్వహించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకే ఇవ్వాలని , అప్పుడే పరీక్షల్లో అవకతవకలు జరిగే ప్రమాదం ఉండదన్నారు. కచ్చితంగా బాధ్యత విద్యార్థులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తహశీల్దార్ షర్మిలకు సన్మానం

ప్రజాశక్తి-తుగ్గలి

తుగ్గలిలో రెవెన్యూ దినోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ షర్మిలను రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. తహశీల్దార్ షర్మిల మాట్లాడుతూ రెవెన్యూ దినోత్సవం సందర్భంగా సిబ్బంది కలవడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బదిలీలు వస్తుంటాయి పోతుంటాయని, కానీ అక్కడ ఉన్నంతకాలం ప్రజల మన్ననలను పొందాలన్నారు. అప్పుడే ప్రజలు రెవిన్యూ సిబ్బందిని ఆదరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, మండల సర్వేయర్ గాదెలింగప్ప, మండలంలోని విఆర్‌ఒలు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు. రెవెన్యూ సిబ్బంది తహసిల్దార్ షర్మిలను శాలువా,పూలమాలతో సత్కరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామాంజనేయులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సుందరయ్య భవన్‌లో సమావేశం నిర్వహించారు. సిపిఎం పట్టణ కమిటీ నాయకులు సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామాంజనేయులు, సిపిఎం జిల్లా నాయకులు గోవిందు మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి 370 స్థానాలను, ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలు 400 స్థానాలను లక్ష్యంగా మోడీ ప్రకటించారని తెలిపారు. బిజెపి 240 స్థానాలకు పరిమితమైందని, దాని మిత్రపక్షాలతో కలుపుకొని ఎన్‌డిఎ అధికారంలోకి వచ్చిందని పేర్కొన్నారు. బిజెపికి సంపూర్ణ మెజార్టీ దక్కలేదని తెలిపారు. రైతులు 14 నెలల పాటు పోరాటం చేసి నాలుగు నల్లచట్టాలను రద్దు చేసి విజయం సాధించారని తెలిపారు. ఆ సందర్భంగా ప్రధానమంత్రి రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఈ ఎన్నికల్లో రైతులందరూ దేశవ్యాప్తంగా బిజెపికి తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. యువతకు ఉపాధి, ప్రజలకు నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపును ఇప్పుడైనా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏర్పడిన ఎన్‌డిఎ కూటమి ఎన్నికల ముందు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయాలని కోరారు. ఈనెల 24, 25, 26న సిపిఎం ఆధ్వర్యంలో ఆదోని మండలం పాండవగల్లులో జరిగే శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం నాయకులు రాముడు, లక్ష్మీనరసయ్య, సురేష్, అబ్దుల్లా, వెంకటేష్, రవికుమార్, నామాల రాముడు, ప్రవీణ్, లక్ష్మన్న పాల్గొన్నారు.

రాష్ట్ర విద్యావ్యవస్థలో
ఒకే సిలబస్ అమలు చేయాలి

- యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లప్ప

మాట్లాడుతున్న ఎల్లప్ప

ప్రజాశక్తి - నందవరం

రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న అన్ని మేనేజ్‌మెంట్ల పాఠశాలలో ఒకే సిలబస్ అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జె.ఎల్లప్ప డిమాండ్ చేశారు. గురువారం యుటిఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా నందవరం ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న అన్ని మేనేజ్‌మెంట్ పాఠశాలలతో పాటు ప్రయివేట్ పాఠశాలల్లో కూడా గతంలో ఒకే సిలబస్ అమలయ్యేదని తెలిపారు. కేంద్ర విద్యాసంస్థలు, కొన్ని ప్రయివేట్ పాఠశాలల్లో సిబిఎస్ఇ సిలబస్‌లు బోధించేవారని చెప్పారు. గత ప్రభుత్వం రాష్ట్రమంతటా సిబిఎస్ఇ సిలబస్ అమలు చేస్తున్నట్లు ఆర్భాటంగా ప్రకటించిందని, కానీ 1,046 ఉన్నత పాఠశాలల్లో మాత్రమే సిబిఎస్ఇ సిలబస్ ప్రారంభించగలిగారని తెలిపారు. స్టేట్ సిలబస్, సెంట్రల్ సిలబస్ పేరుతో రెండురకాల సిలబస్‌లు అమలు చేశారని చెప్పారు. రకరకాల సిలబస్‌ల పేరుతో విద్యారంగంలో ప్రయోగాలు చేస్తుంటే విద్యార్థుల్లో గందరగోళం ఏర్పడుతుందని తెలిపారు. ఉపాధ్యాయులకు కూడా ఏ సిలబస్‌లో బోధించాలో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందన్నారు. యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు ఎస్.పరమేష్, పి.మద్దయ్య, ఎం.నరసన్న, ప్రసాద్, సూర్యనారాయణ శెట్టి, సూర్యనారాయణ, శేఖరప్ప, హనీఫ్, ఎం.ఉమాదేవి, లక్ష్మీ కళ, పార్వతి దేవి, కేశవయ్య, ఈరన్న, రామకృష్ణ, ధర్మన్న, కె.విజయలక్ష్మి, వాణీపరిమల, వి.విజయలక్ష్మి, కోటేశ్వరాచారి పరిమళ, శాంతల పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - హాలహర్వి

పుస్తకాలు పంపిణీ చేస్తున్న సర్పంచి మల్లికార్జున

హాలహర్వి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను సర్పంచి మల్లికార్జున పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు హుస్సేన్ సాబ్, టిడిపి నాయకులు కిషోర్, కార్యకర్తలు హనుమంతు రెడ్డి, మంజు, రంగముని, రామారావు పాల్గొన్నారు.

గురువులూ.. ఇది మీకు తగునా..?

- పాఠశాలకు హాజరు కాని ఉపాధ్యాయులు - నెలల తరబడి వ్యక్తిగత సెలవులు
- విద్యార్థుల పడిగాపులు... - ఇదీ ఆదోని మండలంలో పరిస్థితి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

ఆదోని మండలంలో విద్యావ్యవస్థ గాడి తప్పుతోంది. చదువులు చెప్పాల్సిన ఉపాధ్యాయులు విధులకు డుమ్మా కొడుతున్నారు. అడిగే వారు లేకపోవడం, పట్టించుకునే అధికారులు ఉండక పోవడంతో పిల్లల చదువులు అగమ్య గోచరంగా మారుతున్నాయి. ఆదోని మండలం పెద్దహరివాణం గ్రామంలో ఓ ఉపాధ్యాయురాలు నెలలో ఒక్కసారి మాత్రం హాజరవుతూ, మిగతా రోజులంతా సెలవులు మీద వెళ్లిపోవడం ఆమెకు పరిపాటిగా మారింది.

మండలంలోని బైచిగేరి, సంతేకుడ్లూరు, అలసందగుత్తి గ్రామాల్లో ఎస్‌జిటి, స్కూల్ అసిస్టెంట్లు నెలలు, సంవత్సరాలుగా, సెలవులు పెట్టడమే పనిగా మరికొందరు ఉపాధ్యాయులు పనిగా పెట్టుకున్నారు. మండలం మొత్తం వివిధ గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ పాఠశాలల్లో సుమారు 10-15 మంది ఉపాధ్యాయులు వ్యక్తిగత సెలవులపై వెళ్లారని సమాచారం. ఒకరు మెడికల్ లీవ్ అయితే, మరొకరు వ్యక్తిగత పనుల మీద నెలల తరబడి సెలవులు పెట్టడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఉపాధ్యాయులు వికృత చేష్టల వల్ల, నిజాయితీ, నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులకు మరక అంటిస్తున్నారు. మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ఓ చిన్న పాఠశాలలో 13న హాజరైన ఉపాధ్యాయురాలు ఏకంగా నెలరోజుల పాటు సెలవు పెట్టి వెళ్లారు. మరికొన్ని గ్రామాల్లో కూడా ఇలా నెలల తరబడి సెలువులు పెట్టడంతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థంగా మారుతోందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'గురువులు ఇది మీకు తగునా' అని విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీస్తున్నారు. నెలల తరబడి సెలవులు పెట్టే విషయంలో మండల విద్యాధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. అలాకాకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు చెబుతూ సెలవు చీటీ ఇచ్చి వెళ్తున్నారు. అలా కాదని ప్రధానోపాధ్యాయులు, టీచర్లు మందలిస్తే, వ్యక్తిగతంగా బెదిరింపులు దిగుతున్నారని మరికొందరు ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు. ఈ విషయం ఎంఇఒ రాజేంద్రప్రసాద్‌ను వివరణ కోరగా... పొంతన లేని సమాధానాలు ఇస్తూ 'నేను కొత్తగా వచ్చాను. అందులో ఇన్‌ఛార్జ్‌ని. గతేడాదికి సంబంధించిన ఉపాధ్యాయులు సెలవులపై వెళ్లిన వారిపై సమాచారం గతేడాది విధులు నిర్వహించిన శివరాములను అడగాల'ని సమాధానం చెప్పారు.

గ్రామస్తుల ఆగ్రహం

ఈ విషయం తెలుసుకున్న సంతేకుడ్లూరు గ్రామస్తులు ఎంఇఒకు వినతిపత్రం అందజేశారు. పాఠశాలకు గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు చేరుకొని మాట్లాడారు. కొద్ది రోజులుగా ఉపాధ్యాయురాలు పాఠశాలకు రావడం లేదని, విద్యాశాఖ అధికారులు పట్టించుకోడవం లేదని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

ఎంఇఒ రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

బైపాస్ నిర్మాణ పనులు నిలిపివేత

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ శివారులో జరుగుతున్న బైపాస్ నిర్మాణ పనులకు బ్రేక్ పడింది. గురువారం శిల్ప సౌభాగ్య నగర్ సమీపంలో బైపాస్ బాధితులు పనులను అడ్డుకున్నారు. బాధితులు నాగరాజు, అశోక్, ఆదినారాయణ రెడ్డి మాట్లాడారు. ఎవరో స్వార్థం కోసం బైపాస్ డిజైన్‌ను మార్చి లబ్ధి పొందాలని చూడడం మంచిది కాదన్నారు. పాత పద్ధతిలోనే బైపాస్ నిర్మాణం పనులు జరగాలని అధికారులను గత ఐదేళ్లుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. తమ ఇబ్బందులను ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా బాధితులకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాట్లు జరిగేంత వరకు పనులు మొదలు పెట్టవద్దని సూచించారని తెలిపారు. ఆ మాటలను బేఖాతరు చేసి యథావిధిగా నిర్మాణ పనులు జరుగుతుండడంతో అడ్డుకున్నామని చెప్పారు. తమకు న్యాయం చేయాలని కోరారు. చేసేదేమీ లేక కాంట్రాక్టర్ పనులను నిలిపివేశారు.

అధికారులతో మాట్లాడుతున్న బాధితులు

శ్రీమఠంలో సినీ నిర్మాత యుగంధర్ గౌడ్

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన రాఘవేంద్రస్వామిని సినీ నిర్మాత యుగంధర్ గౌడ్ సహచరులతో కలిసి దర్శించుకున్నారు. గురువారం దర్శనార్థం ఆలయం చేరుకున్న వారు గ్రామ దేవత మంచాలమ్మను, రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని మంగళ హారతులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. డ్రీమ్ గేట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సుమన్ తేజ, గరీమ చౌహాన్ హీరో, హీరోయిన్లుగా నిర్మించిన 'సీతా కళ్యాణ వైభోగమే' చిత్రం శుక్రవారం విడుదల కానుందని వచ్చినట్లు తెలిపారు. ఆయన వెంట సహచరులు దేవరాజ్, పాలమూర్ మురళీధర్ గౌడ్, రమణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకటేష్ (సాగర్) ఉన్నారు.

ప్రజా ప్రత్యక్ష సేవలో రెవెన్యూ శాఖ కీలకం

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ప్రజలకు ప్రత్యక్షంగా సేవలు అందించడంలో రెవెన్యూ శాఖ కీలకమైందని ఆదోని సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ తెలిపారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో విశ్రాంత రెవెన్యూ అధికారులు, రైతులు, రెవెన్యూ సిబ్బంది, సబ్ కలెక్టర్ అధ్యక్షతన రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బ్రిటీష్ కాలానికి ముందు నుంచే రెవెన్యూ శాఖ పుట్టుకొచ్చిందని తెలిపారు. నాటి నుంచి నేటి వరకు ప్రతి కార్యక్రమానికీ, రెవెన్యూ శాఖతో ప్రతి వ్యక్తికీ అనుసంధానం కలిగి ఉంటుందన్నారు. జనన ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారానే పొందాల్సి ఉంటుందన్నారు. రైతులకు పట్టాదారు పాసుపుస్తకం, ఆర్ఒఆర్, అడంగల్, భూమి చుట్టూ కొలతలకు సంబంధించిన పత్రాలు ధ్రువీకరణ చేస్తూ ఎప్పటికప్పుడు రైతులకు సేవలందిస్తున్నామని తెలిపారు. అనంతరం విరమణ పొందిన రెవెన్యూ అధికారుల అనుభవాలను, సందేశాలను రైతులకు, ఇప్పటి రెవెన్యూ సిబ్బందికి వివరించారు. అనంతరం రెవెన్యూ శాఖలో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఉద్యోగులకు, విరమణ పొందిన అధికారులకు సబ్ కలెక్టర్ సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యాలయపు పరిపాలన అధికారి సిఆర్.శేషయ్య, తహశీల్దార్ హసీనా సుల్తానా, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్లు రామేశ్వర్ రెడ్డి, వలీ బాష, పెద్దయ్య, దీపా, కౌసర్ బాను, వినీత్, విశ్రాంత రెవెన్యూ అధికారులు, తహశీల్దార్ ఈరన్న, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్, సీనియర్ నాయకులు మోహన్ రావు పాల్గొన్నారు. **మంత్రాలయం** తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ శ్రీధర్ మూర్తి మాట్లాడుతూ... ఉద్యోగ బాధ్యతల్లో జవాబుదారితనం ఉండాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. రెవెన్యూ సంబంధిత సేవల కోసం వచ్చిన వ్యక్తులు ఎవరైనా సరే నాయకులైనా, రైతులైనా, సామాన్యులైనా ఒకే విధంగా గౌరవంగా చూసి వచ్చిన పని సక్రమమైతే జాప్యం చేయకుండా వెంటనే చేసి పంపించాలని సూచించారు. రైతుల భూములకు సంబంధించిన పాసుపుస్తకాలపై వచ్చిన ఫిర్యాదులపై విఆర్ఒ నుంచి కంప్యూటర్ ఆపరేటర్ నుంచి తెలుసుకొని రైతులకు వివరించారు. విఆర్ఒలు, సర్వేయర్లు సరైన సూచనలు ఇచ్చి ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సలహాలు ఇవ్వాలని తెలిపారు. రెవెన్యూ సేవలు అందించే ప్రజా సేవకులుగా మెలగాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డిప్యూటీ తహశీల్దార్ రాఘవేంద్ర, విఆర్ఒలు భీమనగౌడ్, భీమయ్య, ఆనందం, రాజు, నతానియేలు, శ్వేత పాల్గొన్నారు. **ఆస్పరి** తహశీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఈరమ్మ మాట్లాడారు. డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, డిప్యూటీ తహశీల్దార్ భీమేష్, ఇన్‌ఛార్జ్ ఆర్ఐ రంగస్వామి, మండల సర్వేయర్ మంజు భార్గవి, జూనియర్ అసిస్టెంట్-1 నబి రసూల్, జూనియర్ అసిస్టెంట్-2 ప్రశాంతి పాల్గొన్నారు.

ప్రసాద్ రావును సన్మానిస్తున్న సబ్ కలెక్టర్

ఆస్పరిలో మాట్లాడుతున్న తహశీల్దార్ ఈరమ్మ

సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలి

- బెల్డోన సహకార సంఘం సిఇఒ హరికృష్ణ

ప్రజాశక్తి - చిప్పగిరి

రైతులు తమ సభ్యత్వాలను తప్పనిసరిగా రెన్యువల్ చేయించుకోవాలని బెల్డోన సహకార సంఘం సిఇఒ హరికృష్ణ తెలిపారు. గురువారం బెల్డోన సహకారం సంఘం కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘంలో రుణం తీసుకున్న రైతులు తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని కోరారు. రైతులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని తెలిపారు. రైతుల సభ్యత్వాలు యథావిధిగా కొనసాగాలంటే ఆయా రైతులు పొలం పాసు పుస్తకం, సహకార సంఘం పాసు పుస్తకం, ఆధార్ కార్డు, పాన్ కార్డు జిరాక్స్‌తో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు సహకార సిబ్బందికి అందజేయాలని సూచించారు. ఆధారాలు అందజేయని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందజేసే సబ్సిడీలు వర్తించవని తెలిపారు. ప్రతి రైతూ తెలుసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

దౌర్జన్యంగా ఇంటిని కూల్చేసిన
వారిపై చర్యలు తీసుకోవాలి

- బాధితులు రామాంజనేయులు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని జిల్లేడుబుడకల గ్రామానికి చెందిన బోయ రామాంజనేయులు ఇంటిని గురువారం దౌర్జన్యంగా కూల్చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు రామాంజనేయులు మాట్లాడారు. గ్రామానికి చెందిన సర్పంచి హనుమంతు, ఆయన కుమారులు కౌలుట్ల, చెన్నకేశవులు, నాగముని కుమారుడు కాశీమన్న, పురుషోత్తం రెడ్డి కుమారుడు ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో మరో కొంతమంది ప్రొక్లెయిన్‌తో ఇంటిని కూల్చేశారని తెలిపారు. రూ.20 లక్షల ఆస్తి నష్టం సంభవించిందని వాపోయారు. ఇంటిని కూల్చేసిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ జిల్లా సమావేశంలో రమేష్‌యాదవ్

ప్రజాశక్తి - ఆదోని

విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కళావెంకట్రావు భవన్‌లో పిసిసి అధ్యక్షులు వైఎస్.షర్మిల రెడ్డి ఆధ్వర్యంలో గురువారం జిల్లా అభ్యర్థుల సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యల గురించి షర్మిల రెడ్డి వివరించారని రమేష్ యాదవ్ తెలిపారు. కర్నూలు ఎంపీ అభ్యర్థి రాంపుల్లయ్య యాదవ్, సీనియర్ నాయకులు నరసింహులు యాదవ్, అసెంబ్లీ అభ్యర్థులు ఖాసీం వలీ, ఆదోని ఇన్‌ఛార్జ్ రమేష్ యాదవ్, మురళీ కృష్ణ, నవీన్ కిషోర్ చౌదరి, మురళీ కృష్ణ రాజు, జిలానీ బాష పాల్గొన్నారు.

4వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, కడప
(మహారాజశ్రీ ప్రత్యేక మొబైల్ కోర్టు, కడప)
O.S.No. 1105/2022
పి.వేణుగోపాల్ రెడ్డి, S/o పి.కృష్ణారెడ్డి, ఫ్లాట్ నెం.206, విజయదుర్గా అపార్ట్‌మెంట్స్, కడప టౌన్. ...వాది
Vs
బి.శ్రీనివాసులు S/o లేట్ మునెయ్య, డోర్ నెం.49/91, కృష్ణనగర్, కర్నూలు పట్టణం, మరియు జిల్లా. ...ప్రతివాది
ప్రకటన
ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా వాది అయిన నేను ప్రతివాది అయిన నీ మీద దావా డబ్బులు రాబట్టుకొనుటకై కేసు దాఖలు చేసినాము. వాయిదా 28.06.2024 ఉన్నది. మీరు పై కోర్టులో ఉదయము 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవల యును. లేనియెడల కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించబడును.
//By the Order of the Court//
ఎస్.చంద్రశేఖర్ రావు
అడ్వకేట్, కడప. సెల్: 9391385696

మహారాజశ్రీ రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో:: కర్నూలు.
O.S.No.1108/2022
శ్రీమతి షాహిదా పర్వీన్ ... వాది
యెదురు
జె. అబ్దుల్ ఖాదర్ జిలాని & ఇతరులు ...ప్రతివాదులు
3వ ప్రతివాదికి దావా సమన్లు
3. శ్రీమతి ఫరీన్ ఫాతిమా D/o లేట్ జె. అజ్మల్ పాష, వయస్సు సుమారు 29 సంవత్సరాలు, ముస్లిం, H.No.11/187, ఈద్గా, బనగానపల్లె, నంద్యాల జిల్లా.
పై విభాగపు దావాలో వాది తనకు దావా షెడ్యూలు ఆస్తులలో ఉంటున్న 1/7 వ భాగమును పంచీ ఇవ్వమని కోరుతూ సదరు దావాను ప్రతివాదుల మీద దాఖలు చేసి ఉంటున్నది. 3 వ ప్రతివాదైన మీకు కోర్టు ద్వారా దావా సమన్లు ముట్టనందున కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా సదరు దావా గురించి మీకు ఏమైన అభ్యంతరములు ఉన్నయెడల, స్వయముగా గాని లేదా న్యాయవాది ద్వారా గాని తే.26.07.2024 ఉ. 10.30గం.కు పై కోర్టు నందు తెలుపుకొన వలయును లేని పక్షంలో సదరు దావా మీ పరోక్షంలో తీర్మానించబడును.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
దావా తేది 26-07-2024
దావా షెడ్యూలు
Item No. 1
Agricultural land admeasuring a total extent of Ac.1.02 cents spread in Sy.No.162B/1 (full) (Ac.0.82 cents) & Sy. No. 192/A (full) (Ac.0.20 cents) of Rudravaram village of Kurnool Mandal within Sub-Registration and the Registration District of Kurnool
Item No.2
Residential House (with first floor) bearing Municipal Door No.8-102, Goutham Nagar, situated in Sy. No.248 of Gaddiannaram, Saroor Nagar Mandal, Rangareddy District within the limits of Sub-Registration & District Registration of Hyderabad (East) now within the Sub-Registration of Saroor Nagar District Registration of Rangareddy (Telangana State) with the following boundaries,
East : Plot No. 14, South : Plot No.3
West : 25 feet wide Road
North : Plot No. 1 & Plot No. 15 Total measurements 300 Sq. Yards
G.Chalapathi Rao
M.Jaffar Hussain Baig
A.Anil Kumar
Advocates, Kurnool.
9866627781/9441733438/9849202963.

పొగాకు వినియోగాన్ని నిర్మూలిద్దాం

- డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి

ప్రజాశక్తి - ఆదోని

ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే పొగాకు వినియోగం నిర్మూలనకు ప్రతి ఒక్కరినీ చైతన్యం చేయాల్సిన అవసరం ఉందని డిప్యూటీ డిఎంహెచ్ఒ డాక్టర్ సత్యవతి తెలిపారు. గురువారం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఆదోనిలోని ప్రభుత్వాస్పత్రి నుంచి ఎంఎం రోడ్డు సర్కిల్ వరకు ప్లకార్డులు ప్రదర్శించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పొగాకు వినియోగాన్ని నివారించడం ద్వారా ఆరోగ్యకర సమాజాన్ని నిర్మించవచ్చని తెలిపారు. పొగాకు వల్ల కలిగే కేన్సర్, గుండె జబ్బులు, దీర్ఘకాలిక వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని కోరారు. సైకియాట్రిస్ట్ చైతన్య కుమార్, ఎంఒలు డాక్టర్ సంధ్య రాణి, డాక్టర్ షేకూన్ బాను, సూపర్‌వైజర్ బాబురాజు, మంజునాథ్, సీతారాముడు, ఎన్‌టిసిపి జె.సోమశేఖర్, స్వరూప్, ఇందిరా, మేరీ, వెంకట సుబ్బయ్య, చిన్న వెంకటయ్య, ఆశాలు, ఎఎన్‌ఎంలు పాల్గొన్నారు. **ఆదోని (రూరల్)** పట్టణంలోని అక్షర జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇన్‌స్పెక్టర్ డబ్ల్యు.విన్నీలత మాట్లాడారు. సరదా కోసం మాదకద్రవ్యాలు తీసుకుంటే నష్టం తప్పదని, ఇలాంటి సరదాలు వద్దని సూచించారు. కష్టపడి చదివిన వారు ఉన్నత శిఖరాలు అధిరోహించి వారి జీవిత కాలం సుఖసంతోషాలతో ఆనందంగా గడుపుతారన్నారు. విద్యార్థులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు. **ఎమ్మిగనూరు** పట్టణంలోని కొండవీటి ప్రాంతంలో ఉన్న వైష్ణవి జూనియర్ కళాశాలలో సెబ్ పోలీసుల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సెబ్ సిఐ భార్గవ్ రెడ్డి, వైష్ణవి కళాశాల ఛైర్మన్ లింగప్ప మాట్లాడారు. సెబ్ ఎస్ఐ సత్యనారాయణ, వైష్ణవి అకాడమీ కరస్పాండెంట్ జీడి విష్ణు ప్రభు, వైష్ణవి కళాశాల ప్రిన్సిపల్ మునెప్ప పాల్గొన్నారు.

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న డాక్టర్ సత్యవతి

ఎమ్మిగనూరులో మాట్లాడుతున్న సెబ్ సిఐ భార్గవ రెడ్డి

విద్యార్థులకు నీటిపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నీటిని పొదుపు చేద్దాం

- ఇఒఆర్‌డి బాలన్న, ప్రధానోపాధ్యాయులు పెద్ద నాగన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

భవిష్యత్తు తరాల కోసం నీటిని పొదుపు చేద్దామని ఇఒఆర్‌డి బాలన్న, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెద్ద నాగన్న విద్యార్థులకు సూచించారు. గురువారం నేమకల్లు పంచాయతీ ఆధ్వర్యంలో 'జాతీయ పర్యావరణ' దినోత్సవం సందర్భంగా నిర్వహించారు. నేమకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 'సేవ్ ది వాటర్'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇళ్లలో నీటిని పొదుపు చేయకుండా వృథా చేస్తుంటామని, అలా చేయకుండా విద్యార్థులందరూ నీటిని పొదుపు చేసేలా పెద్దలకు అలవాటు చేయాలని తెలిపారు. తాగునీటి కోసం వేసిన పైపులు కూడా ఎక్కడైనా పగిలిపోతే సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టాలని సూచించారు. అనంతరం నీటిని పొదుపుగా వాడుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. డిజిటల్ అసిస్టెంట్ దినేష్, మహిళ సంరక్షకులు పావని, ఇంజినీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

విదేశీ విద్యానిధికి అంబేద్కర్ పేరు పెట్టడంపై హర్షం

ప్రజాశక్తి - పెద్దకడబూరు

రమాకాంతరెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసించే విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న విద్యానిధికి అంబేద్కర్ పేరు పెట్టడంపై టిడిపి ఎస్సీ సెల్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత రెడ్డికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు నరసన్న, మీసేవా ఆంజనేయులు, శ్రీనివాసులు, తిక్కన్న మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో విదేశీ విద్యానిధికి అంబేద్కర్ పేరు తొలగించి జగనన్న విదేశీ విద్యానిధిగా మార్చారని తెలిపారు. దళిత సంఘాలు, ప్రజా సంఘాలు అంబేద్కర్ పేరును కొనసాగించాలని పలు మార్లు విన్నవించినా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారం చేపట్టిన వెంటనే విదేశీ విద్యానిధికి అంబేద్కర్ పేరు పెట్టడంపై హర్షం వ్యక్తం చేశారు.

హైకోర్టు కోర్టు ఆదేశాలను ధిక్కరిస్తే చర్యలు

- తహశీల్దార్ శ్రీధర్ మూర్తి

ప్రజాశక్తి - మంత్రాలయం

మండలంలోని సౌలహళ్లి గ్రామంలో నెలకొన్న భూమి సమస్యపై హైకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ శ్రీధర్ మూర్తి హెచ్చరించారు. గురువారం సౌలహళ్లి గ్రామానికి చెందిన ఇరు వర్గాల వారు తహశీల్దార్ కార్యాలయంలో ఆయనను కలిసి కోర్టు ఆదేశాల పత్రాలను చూపించారు. ఈ సందర్భంగా గ్రామ విఆర్ఒ రాజును భూమి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని హరిజన నరసన్న భార్య ముత్తమ్మ పేరుపై ఉన్న సర్వే నెంబరు 90/బి1ఎలో 2.89 ఎకరాల భూమిని 1999లో ఇళ్లు లేని పేదలకు సుమారు 70 మందికి నివేశ స్థల పట్టాలను పంపిణీ చేశారని తెలిపారు. ఊరికి దూరంగా ఉండడం వల్ల అక్కడికి ఎవరూ వెళ్లకపోవడంతో హరిజన ముత్తమ్మ సాగు చేసుకుంటున్నారని చెప్పారు. గత 2015 నుంచి లబ్ధిదారులు అక్కడకు వెళ్లేందుకు ప్రయత్నిం చగా భూమి తమదంటూ హరిజన ముత్తమ్మ హైకోర్టుకు వెళ్లారని తెలిపారు. ఈ విషయంపై హైకోర్టు ఆదేశాల ప్రకారం సంబంధిత భూమిపై 144 సెక్షన్ ఉందని చెప్పారు. లబ్ధిదారులు కూడా హైకోర్టుకు వెళ్లారని, వారికి అనుకూలంగా తీర్పు వచ్చిందని తెలిపారు. మళ్లీ హరిజన ముత్తమ్మ హైకోర్టుకు వెళ్లగా 8 వారాల పాటు ఆ భూమిలో ఎవరూ అడుగు పెట్టరాదని తీర్పు వచ్చిందని, అది జులై మొదటి వారానికి పూర్తవుతుందని పేర్కొన్నారు. ఈ విషయంపై స్పందించిన తహశీల్దార్ ఇరువర్గాల వారు తగాదాలకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. ప్రస్తుతం ఆ భూమి రగడపై 144 సెక్షన్ ఉందని, ఎలాంటి అలజడి సృష్టించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమస్యను సామరస్యంగా పరిష్కారించే దిశగా ఆలోచించాలని కోరారు. ఇరు వర్గాలపై నిఘా ఉంచాలని పోలీసులను ఆదేశించారు.

మాట్లాడుతున్న శ్రీధర్ మూర్తి

పంచాయతీ వర్కర్లకు వసతులు కల్పించాలి : సిఐటియు

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండ మేజర్ పంచాయతీలో పారిశుధ్య, డ్రెయినేజీ, విద్యుత్, తాగునీటి సరఫరా విభాగాల్లో పనిచేస్తున్న 20 మంది కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని సిఐటియు మండల కార్యదర్శి అశోక్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు ఇనాయతుల్లా కోరారు. గురువారం పంచాయతీ సమావేశం సందర్భంగా పాలకవర్గానికి పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. గత ఐదేళ్లుగా కార్మికులకు బట్టలు, సబ్బులు, నూనెలు, చెప్పులు తదితర వస్తువులు ఇవ్వడం లేదని తెలిపారు. పోరాడి సాధించుకున్న పిఎఫ్ సౌకర్యాన్ని అమలు చేయడం లేదని చెప్పారు. పేద కుటుంబాలు అయిన పంచాయతీ వర్కర్లకు కనీస వేతనాలు కల్పించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సర్పంచి, పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ... పంచాయతీ వర్కర్లకు మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఉన్నతాధికారుల సలహాలు, సూచనల మేరకు పిఎఫ్ సౌకర్యం ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు యూసుఫ్ బాష, దేవసహాయం, చిన్న రామాంజనేయులు, పెద్ద రామాంజనేయులు, షఫీ, ప్రశాంత్, నల్లన, గోపాల్, లక్ష్మీ పాల్గొన్నారు.

టిడిపి నాయకునికి సన్మానం

ప్రజాశక్తి - నందవరం

టిడిపి మండల యువ నాయకులు, దేశాయ్ నెట్‌వర్క్ అధినేత గురురాజ్ దేశాయ్‌ని ఐకెపి వెలుగు సిబ్బంది సన్మానించారు. గురువారం దేశాయ్ నెట్‌వర్క్ కార్యాలయంలో వెలుగు ఎపిఎం వీరన్న, సిసిలు పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. తమ వెలుగు సిబ్బంది కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నామని తెలిపారు. వాటి పరిష్కారానికి మండల నాయకులు సహకరించాలని కోరారు. ఈ సమస్యలను ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని గురురాజ్ దేశాయ్ హామీ ఇచ్చారు. బుక్ కీపర్లు ఆనంద్, శారదమ్మ, పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గురురాజ్ దేశాయ్‌ని సన్మానిస్తున్న ఐకెపి ఎపిఎం, సిబ్బంది

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య
ప్రమాణస్వీకార ప్రత్యేక అనుబంధం
4 పేజీలు
జూన్ 2024

ప్రజాసేవకు అంకితమవుతా

- మాండ్ర శివానందరెడ్డికి, చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు
- తాగు, సాగు నీటి అవసరాలు తీరుస్తాం
- ప్రజాశక్తితో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

ప్రజాశక్తి-నందికొట్కూరు టౌన్

'నందికొట్కూరు నియోజకవర్గం అభివద్ధి కోసం ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించారు. స్థానికుడైన నాకు అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి నియోజకవర్గ ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీరుస్తాను. రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందించేందుకు కృషి చేస్తాను. నాకు అత్యున్నత అవకాశం కల్పించిన మాండ్ర శివానంద రెడ్డికి, మా అధినేత చంద్రబాబు నాయుడు, నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటాను. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజలకు సేవ చేస్తాను.' అని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తజయసూర్య అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయబోయే ముందు ఆయన ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

మీ గెలుపునకు ప్రధాన కారణాలు ఏమిటి? - సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు అమలు చేస్తారనే నమ్మకమా ? వైసిపి ప్రభుత్వంపై వ్యతిరేకతనా..?

జయసూర్య: దాదాపు 20 సంవత్సరాలు టిడిపి జెండా నందికొట్కూరు నియోజకవర్గంలో ఎగర లేదు. మాండ్ర శివానందరెడ్డి నాయకత్వంలో 2024లో ఒక సామాన్య కార్యకర్తకు టికెట్ ఇచ్చి గెలిపించిన ఘనత మాండ్రకే దక్కుతుంది. నా పైన నమ్మకం ఉంచి నాకు టికెట్ ఇప్పించిన మాండ్ర శివానందరెడ్డి, నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వైఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తవం చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారు. 2024 ఎన్నికలలో ఆంధ్ర ప్రజలు వైసిపి ప్రవేశపెట్టిన ఆడుదాం ఆంధ్రకు ఆడడానికి 11 మంది చాలు అనే విధంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలు బుద్ధి (మిగతా 2లో..)

ప్రజాసేవకు అంకితమవుతా

మొదటి పేజీ తరువాయి.. చెప్పారు. ఆడుదాం ఆంధ్రలాగా ఆడుకునేందుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రజలు 11 సీట్లు ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్న అభివృద్ధి చెందాలని అంటే నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని నమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164 ఎమ్మెల్యేలను గెలిపించా రు.

సూపర్ సిక్స్ పథకాలలో అన్ని అమలు చేస్తారా. చేస్తే ఎన్ని నెలల్లోపు అమలు చేస్తారు?

జయసూర్య: సూపర్ సిక్స్ పథకాలలో నారా చంద్రబాబు నాయుడు మొదటగా రూ.4వేల పెన్షన్ పెంపు పై సంతకం చేశారు.ఉద్యోగ అవకాశాలను పెంచే విధంగా డిఎస్‌సిపై పై సంతకం చేశారు.

రైతులకు ఇబ్బందికరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడానికి నారా చంద్రబాబు నాయుడు ప్రాధాన్యత ఇస్తున్నారు. వాటిని అమలు చేయడానికి కొంత సమయం పడుతుంది.

నందికొట్కూరు నియోజకవర్గంలో మీరు చేయబోయే ప్రధాన పనులు ఏమిటి?

జయసూర్య: నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం ప్రజలు తెలుగుదేశం పార్టీని గెలిపించారు. స్థానికుడైన నాకు అవకాశం ఇచ్చి అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉండి నియోజకవర్గం ప్రజల తాగునీటి సాగునీటి అవసరాలను తీరుస్తాను. రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు అందించేందుకు కృషి చేస్తాను. వెనుకబడిన కొత్తపల్లి మండలాన్ని అభివృద్ధి చేయడానికి నా వంతు కృషి చేస్తాను. మండలంలో నిలిచిపోయిన పనులన్నీ పూర్తి చేస్తాం. అలాగే ఇరిగేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తాను. నందికొట్కూరు పట్టణాన్ని సుందరవనంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాను.

సచివాలయ వ్యవస్థలో ఎలాంటి మార్పులు తేబోతున్నారు?

జయసూర్య: వాలంటరీ సచివాలయ వ్యవస్థ గురించి ప్రభుత్వం ఇప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇది ప్రభుత్వానికి సంబంధించిన పాలసీ మేటర్ దీనిని గురించి ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వలేదు.

ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు ఎత్తివేస్తారని చర్చ సాగుతుంది. మీరేమి అనుకుంటున్నారు?

జయసూర్య: ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు నాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఆ దిశగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుంది.

ల్యాండ్ టైటిలింగ్ యాక్టు లోపాలు ఉన్నాయని నష్టదాయకమని ప్రచారం చేశారు. యధావిధిగా అమలు చేస్తారా మార్పు చేస్తారా?

జయసూర్య: ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్టను రద్దు చేస్తూ సిఎం సంతకం పెట్టారు. దాన్ని ఇంప్రూవ్‌మెంట్ చేయడమా లేదా పాత పద్ధతిలోనే కొనసాగించవచ్చు.

సిపిఎస్ ఎత్తివేసి ఒపిఎస్ అమలు చేస్తారా?

జయసూర్య: దానిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఇంకా ఏమి ఇప్పుడే చెప్పలేం

ధరల నియంత్రణకు ఏమైనా చర్యలు తీసుకుంటారా?

జయసూర్య: ఇసుక, సిమెంటు, తదితర ధరలను నియంత్రించడానికి టిడిపి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులపై మీ ప్రణాళిక ఏమిటి?

జయసూర్య: అలగనూరు రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తాం. రైతులకు సాగునీరు పుష్కలంగా ఉండే విధంగా చేస్తాం. నందికొట్కూరు నియోజకవర్గంలో తాగు,సాగునీటి అవసరాలను తీర్చుకోవడానికి నా వంతు కృషి చేస్తాను.

రాజకీయంగా మీ జీవిత లక్ష్యం ఏమిటి?

జయసూర్య : అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం. ఎలాంటి స్వలాభ పేక్ష లేకుండా నిరంతరం ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తా.

వైసిపి పాలన ప్రజలకు నచ్చలేదు

- కూటమిని 164 సీట్లతో గెలిపించారు
- ప్రజాశక్తితో మాండ్ర శివానందరెడ్డి

టిడిపి నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి-నందికొట్కూరు టౌన్

ఇది ప్రజల తీర్పు ప్రజలకు జగన్‌మోహన్ రెడ్డి పరిపాలన నచ్చలేదు అని టిడిపి నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మాండ్రశివానందరెడ్డి అన్నారు. టిడిపి ఘనవిజయం పట్ల ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లో.... జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన, చంద్రబాబు నాయుడు అరెస్ట్, టిడిపి కార్యకర్తలు, నాయకుల పైన దాడులు ప్రజలకు నచ్చలేదు. అభివృద్ధి చేస్తారని వైసిపికి ప్రజలు అధికారం ఇచ్చారు. అభివృద్ధిని పక్కన పెట్టి విధ్వంసపాలన చేయడం వలన ప్రజలు విరక్తి చెందారు. అమరావతి నిర్మాణానికి రైతులు దాదాపు 33 వేల ఎకరాల భూమిని ఎంతో ఆశతో వారి జీవితాలు బాగుపడతాయని ఇచ్చారు. దానివల్ల వారి జీవితాలు బాగుపడతాయి అనుకుంటే అటువంటి రాజధానిని నాశనం చేశారు. నంద్యాల, కర్నూలులలో టిడిపి పాలనలో వీకర్ సెక్షన్స్ కోసం గృహ నిర్మాణాలు పూర్తి చేస్తే వాటిని గత ఐదేళ్ల నుండి ఖాళీగా పెట్టారే కానీ ప్రజలకు ఇవ్వలేదు. ఇటువంటి విధ్వంస పాలన, కక్ష సాధింపు చర్యలు ప్రజలకు నచ్చలేదు. దీంతోపాటు కక్షసాధింపు కూడా ఓడిపోవడానికి కారణం. అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. లిక్కర్ పాలసీ, ఇసుక, మైనింగ్‌లలో అవినీతి పెరిగిపోయింది. దీనిపై టాక్స్‌లను సామాన్య ప్రజలే కట్టారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం. ప్రజలకు నచ్చలేదు. 151 సీట్లు గెలుచుకున్న వైసిపి సరైన పాలన, రాష్ట్ర అభివృద్ధి చేసి ఉంటే కొన్ని సీట్లు అయినా గెలిచేవారు. బటన్ నొక్కి ట్రాన్స్‌ఫర్లు చేశాను వాళ్ళందరూ రుణపడి ఉంటారని అనుకోవడం వల్లనే 40 శాతం ఓట్లు వైసిపికి వచ్చాయి. ఉద్యోగులలో వ్యతిరేకత కూడా ఓటమికి కారణమని చెప్పవచ్చు.

నందికొట్కూరు నియోజకవర్గంలో ఎస్ఆర్‌బిసి, తెలుగు గంగ నుండి కృష్ణాజిల్లాలు ఎక్కడికో పంపుతున్నారు. రైతులకు డైరెక్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ లేకుండా పోయింది. రైతాంగానికి కావాల్సిన లిఫ్ట్ స్కీం ఏర్పాటు చేస్తాం. సాగునీటిని అందిస్తాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. తంగడంచ జైన్ ఇరిగేషన్ లాంటి కంపెనీలను పెట్టడానికి అవకాశం ఉంది. అక్కడ కంపెనీలు పెట్టేందుకు దాదాపు 19 వందల ఎకరాల భూమి ఉంది. కంపెనీలను ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

తంగడంచ ఫుడ్ పార్క్, మెగా ఫుడ్ పార్క్, సీడ్ హబ్ కోసం స్థలం కేటాయించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాదాపు రూ.10 లక్షల కోట్ల చేశారు. దీంతో అప్పులు ఇచ్చేవారు కూడా ఎవరు లేరు. రెవెన్యూను పెంచి సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తారు. కొంత సమయం పడుతుంది. ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు నాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఆ దిశగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుంది.అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం. ఎలాంటి స్వలాభ పేక్ష లేకుండా నిరంతరం ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాం.

కూటమి ప్రభుత్వంతో అభివృద్ధి దిశగా రాష్ట్రం

- టిడిపి మండల నాయకులు బండ్లమూరి వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - పాములపాడు

కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకెళ్తుందని టిడిపి మండల నాయకులు బండ్లమూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో ఉండేందుకు అత్యధిక మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నందికొట్కూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డికి, నేడు నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యేకు ప్రమాణ స్వీకారోత్సవ శుభాకాంక్షలు

- టిడిపి నాయకులు చంద్రశేఖర్

ప్రజాశక్తి - పాములపాడు

నేడు నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేస్తున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి టిడిపి నాయకులు చంద్రశేఖర్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నందికొట్కూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జి మాండ్ర శివానందరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు

టిడిపి మండల నాయకులు సి.గోవిందు

ప్రజాశక్తి పాములపాడు

కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధికి అడుగులు పడుతున్నాయని టిడిపి మండల నాయకులు సి గోవిందు అన్నారు. అభివృద్ధిలో విజన్ ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా చరిత్రను సృష్టించి అత్యధిక మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి మళ్లీ పునర్ ప్రారంభం చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, నందికొట్కూరు అభివృద్ధికి నిరంతరం పాటుపడుతున్న మాండ్ర శివానంద రెడ్డికి, నేడు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

చరిత్రలో నిలిచిపోయే భారీ విజయం

- లక్ష్మాపురం మాజీ ఉప సర్పంచి కె.గోవిందు

ప్రజాశక్తి - పగిడ్యాల

చరిత్రలో నిలిచిపోయేలా తెలుగుదేశం పార్టీ ఎన్నికల్లో భారీ విజయం సాధించిందని పగిడ్యాల మండలం లక్ష్మాపురం మాజీ ఉప సర్పంచి కె.గోవిందు తెలిపారు. రాష్ట్రంలో అత్యధికంగా ఎన్డీఏ కూటమి సీట్లు సాధించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, నందికొట్కూరు అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన టిడిపి నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డికి, నేడు నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రమాణం స్వీకారం చేస్తున్న సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి

ఈ.మద్దిలేటి గౌడ్, టిడిపి నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత నాయకులు

ప్రజాశక్తి - పగిడ్యాల

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని టిడిపి నంద్యాల పార్లమెంట్ తెలుగు యువత నాయకులు ఈ.మద్దిలేటి గౌడ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో ఉండేందుకు అత్యధిక మెజార్టీతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి ముందుకు సాగుతున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు, నందికొట్కూరును అభివృద్ధి చేసేందుకు ముందుకు సాగుతున్న నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డికి, నేడు ప్రమాణ స్వీకారం చేస్తున్న నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

చంద్రబాబుతోనే నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి

- షేక్ షమీన్, టిడిపి నాయకులు, లక్ష్మాపురం గ్రామం.

ప్రజాశక్తి - పగిడ్యాల

తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యమవుతుందని పగిడ్యాల మండలం లక్ష్మాపురం గ్రామ టిడిపి నాయకులు షేక్ షమీన్ పేర్కొన్నారు. రాష్ట్రం విడిపోయాక నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, నందికొట్కూరు అభివృద్ధికి కృషి సలుపుతున్న నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్చార్జి మండల శివానందరెడ్డికి, నేడు నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నామన్నారు.

రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు

నందికొట్కూరు గేట్ వే

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

ప్రజాశక్తి - పాములపాడు

రాయలసీమ జిల్లాలకు సాగునీటి ప్రాజెక్టులకు నందికొట్కూరు నియోజకవర్గం ప్రధాన ముఖద్వారం నందికొట్కూరు డివిజన్లోని పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, మల్యాల, ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకాల ద్వారా ఉమ్మడి కడప జిల్లా ,ఉమ్మడి అనంతపురం, ఉమ్మడి చిత్తూరు నెల్లూరు జిల్లాల వరకు సాగునీరు అందుతుంది ఏ ఏ ప్రాజెక్టులు ద్వారా ఎంత నీరు అందుతుంది అన్నది వివరాలు చూద్దాం...

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం:

ఈ ఎత్తిపోతల పథకం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి కేసికినాలకు తుంగభద్ర నుండి సాగునీరు అందనప్పుడు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా కేసి కెనాల్ ఆయకట్టుకు ఐదు టీఎంసీల నీటిని నాలుగు పంపుల ద్వారా 1000 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తారు ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా గతంలో కేసి కెనాల్ ఆయకట్టు కింద ఉన్న రైతాంగానికి తుంగభద్ర నుండి నీరు రానినప్పుడు పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండేది ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా ఇప్పుడు కేసి రైతాంగానికి పంటలు ఎండిపోకుండా పండుతున్నాయి ముచ్చుమరి ఎత్తిపోతల పథకం కేసి ఆయకట్టు రైతాంగానికి ఓ వరం లాంటిది...

ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ద్వారా కేసికినాలకు నీటిని వదిన దృశ్యం

పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్

శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి రాయలసీమ జిల్లాలకు 1 2 గేట్ల ద్వారా 80 వేల క్యూసెక్కుల నీటిని కింది జిల్లాలకు వదిలేందుకు అవకాశం ఉంది. మొదట ఆరు గేట్ల ద్వారా నిర్మించిన పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ అప్పట్లో 44 వేల క్యూసెక్కుల నీరు మాత్రమే కింది జిల్లాలకు వెళ్ళేది కానీ వర్షాలు ఎక్కువ పడి వరదలు వచ్చినప్పుడు నీటిని వృధాగా సము ద్రంలో కలవకుండా రాయలసీమ లోని రిజర్వాయర్లు, చెరువులను నింపుకునే ఒదుకు అవకాశంగా ప్రభుత్వాలు ఎస్సార్ ఎం సి కాలువలను విస్తరణ చేసి 80 వేల క్యూసెక్కులు నీటిని కింది జిల్లాలకు పంపించేందుకు కాలువలన విస్తరణ పనులు చేయడం జరిగింది. ప్రధానంగా పోతి రెడ్డిపాడు నుండి 16 కిలోమీటర్ల దూరంలో ఉన్న బానకచర్ల క్రాస్ హెడ్ రెగ్యులేటర్ వరకు 80 వేల క్యూసెక్కుల నీరు కాలువలో వచ్చే విధంగా విస్తరణ చేపట్టారు. అక్కడ నుండి ఎస్సార్ బీసీ, ఎస్కేపి, టిజిపి, గాలేరి నగరి సృజల స్రవంతి కాలువల ద్వారా నీరు వెళుతుంది. బానకచెర్ల క్రాస్ హెడ్ రెగ్యులేటర్ నుండి మూడు కాలువల ద్వారా క్రింది జిల్లాలకు నీరు వెళు తుంది. ఏయే కాల్వ ద్వారా ఎంత నీరు వెళు తుంది.

గాలేరి నగరి సృజల స్రవంతి (ఎస్ఆర్‌బిసి)

ఈ కాల్వ సామర్థ్యం మొదట 22 వేల క్యూసెక్కుల నీరు పంపించేందుకు వీలుగా ఉండేది ప్రస్తుతం ఈ కాలువ సామర్థ్యం 30 వేల క్యూసెక్కుల నీరు అందించేందుకు విస్తరణ చేపట్టారు. ఈ కాలువ ద్వారా అలగనూరు రిజర్వాయర్, అవుకు రిజర్వాయర్, గోరుకల్లు, మీదుగా కడప జిల్లా గండికోట పైడిపాలెం డ్యాములకు రాయలసీమ జిల్లాలకు ఈ నీరు అందుతుంది.

పై కాలువల విస్తరణ పనులన్నీ కూడా పూర్తి కాలేదు. విస్తరణ పనులు, లైనింగ్ పనులు అన్ని పూర్తి చేసుకున్నట్లయితే అధిక వర్షాలు కురిసినప్పుడు రాయలసీమ చెరువులు రిజర్వాయర్లు అన్నిటిని నింపుకున్న ట్లయితే వర్షాలు కురవక ఒక సంవత్సరం కరువు వచ్చినప్పటికీ రాయలసీమకు ఎలాంటి ఇబ్బందులు ఉండకపోవచ్చు ..

ఎస్కేపి ఛానల్ (నిప్పుల వాగు)

ఎస్‌కెపి ఛానల్ (నిప్పుల వాగు)

ఈ కాలువ ద్వారా మొదట 11 వేల క్యూసెక్కులు నీరు అందించే సామర్థ్యం కలిగి ఉన్న ఈ కాలువను 35 వేల క్యూసెక్కులు నీరు కింది జిల్లాలకు అందించేందుకు కాలువ విస్తరణ పనులు చేపట్టారు. ఈ కాలువ క్రింద ఆయకట్టు చాలా ఉన్నది ఎస్కేపి ఛానల్ ద్వారా ఈ కాలువ కేసీకినాల్లో కలిసి కుందులో చేరి కింది జిల్లాలకు కండలేరు వరకు సాగునీరు అందించుకుంటూ వెళుతుంది.


2. హంద్రీనీవా సృజన స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని విడుదల చేసిన దృశ్యం (ఫైల్ ఫోటో)

హంద్రీనీవా సృజల స్రవంతి ఎత్తిపోతల పథకం (హెచ్ ఎన్ ఎస్ ఎస్)

హంద్రీనివా సృజన స్రవంతి కర్నూల్ పశ్చిమ ప్రాంతం అనంతపురం చిత్తూరు జిల్లా వరకు పూర్తిగా వర్షాధారమైన వ్యవసాయ భూములకు ఈ ఎత్తిపోతల పథకం ఓ వరం లాంటిది నందికొట్కూర్ డివిజన్లోని మల్యాల నుండి దాదాపు 291 కిలోమీటర్ల ఎత్తుకు కర్నూలు అనంతపురం చిత్తూరు జిల్లా వరకు ఈ కాల్వ వెంట ఎనిమిది పంపులతో కృష్ణా జలాలను తోడిపోస్తూ కరువు సీమను శశ్యామలం చేస్తుంది. ఈ కాల్వ ద్వారా 10 లక్షల మందికి త్రాగునీరు కర్నూలు జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు అనంతపురం జిల్లాలో 1 లక్ష,18 వేల ఎకరాలకు మొత్తం 1, లక్ష 98 వేల ఎకరాలకు సాగునీరు దాదాపు 120 గ్రామాలలో 10 లక్షల మందికి తాగునీరు అందుతుంది. ప్రస్తుతానికి ప్రధాన కాలువ ఎనిమిది లిఫ్టుల ద్వారా నీటిని తోసి పోస్తున్నారు. ప్రధాన కాలువకు లైనింగ్ పనులు ప్రస్తుతం చేపట్టలేదు. ఈ నీటి విడుదల ప్రతి సంవత్సరం ఆగస్టు నెల నుండి నవంబర్ వరకు విడుదల చేస్తారు. మల్యాల ఎత్తిపోతల పథకం ద్వారా ఈ నీటిని విడుదల చేస్తారు. 12 పంపులు ఉన్నప్పటికిని అయిదు లేదా ఆరు పంపుల నీరు వెళ్లేందుకే కాల్వ సామర్థ్యం ఉన్నది భవిష్యత్తులో విస్తరణ చేస్తే మరింత నీటిని రాయలసీమ జిల్లాలకు పంపించే అవకాశం ఉంది.

తెలుగు గంగ (టిజిపి) కాలువ

ఈ కాల్వ ద్వారా మద్రాస్‌కు తాగునీరు 11వేల క్యూసెక్కుల నీరుఅందించేందుకు కాల్వ సామర్థ్యం ఉంది. మొదట చెన్నైకి తాగునీరు అందించేందుకు ముఖ్య ఉద్దేశం ఉన్నప్పటికీని ఈ కాలువ ద్వారా వెలుగోడు రిజర్వాయర్ అలాగే కింది జిల్లాలకు చెరువులను నింపుకోవడం రాయలసీమ జిల్లాలలో సాగునీరు అందించుకుంటూ చెన్నై వరకు ఈ కాలువ వెళుతుంది. ఇప్పుడు ప్రస్తుతం ఈ కాలువ ద్వారా 15వేల క్యూసెక్కులు నీరు వెళ్లేందుకు లైనింగ్ పనులను చేపట్టారు.

3. మద్రాస్ కాలువ (టి జి పి)

వైసిపి ప్రజా వ్యతిరేక పాలన వల్లే

టిడిపికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు

- టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి - పగిడ్యాల

వైసిపి ప్రభుత్వం 5 సంవత్సరాల పాలనలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభించినందుకే టిడిపికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజలు బ్రహ్మరథం పట్టారని టిడిపి పగిడ్యాల మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం ఈ 5 ఏళ్ల పాలనలో ఎంతో అవినీతి, నిత్యావసర ధరలు పెంచి ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అభివృద్ధి లేకుండా ప్రజలను మోసం చేయడమే కాక నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని వైసిపి ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఐదేళ్లలో వైసిపి రాక్షస పాలన కొనసాగించిందని, దీనివల్ల ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహకారంతో టిడిపి భారీ మెజార్టీతో గెలుపొందిందని చెప్పారు. నందికొట్కూరు నియోజకవర్గంలో టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి నందికొట్కూరు ఇన్‌ఛార్జి గౌరు వెంకట్‌రెడ్డి సహకారంతో నందికొట్కూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గిత్త జయసూర్య భారీ మెజార్టీతో గెలుపొందారని తెలిపారు. పగిడ్యాల మండలంలోని టిడిపి ప్రతి పంచాయతీలోనూ మెజార్టీ వచ్చిందని చెప్పారు. మండల వారీగా 2300 మెజార్టీ ఓటర్లు గెలిపించారని తెలిపారు. టిడిపిని అత్యధిక మెజార్టీతో గెలిపించిన నందికొట్కూరు నియోజవర్గ ఓటర్ మహాశయులకు, టిడిపికి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి టిడిపి మండల నాయకులు, కార్యకర్తలకు శుభాభినందనలు తెలిపారు. శివానందరెడ్డి, గౌరు వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యే గిత్త జయసూర్య సహకారంతో పగిడ్యాల మండలాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటామని వివరించారు.

మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ పలుచాని మహేశ్వర్ రెడ్డి

మల్యాల అభివృద్ధికి కృషి

- 4వ వార్డు సభ్యులు అంజిబాబు

ప్రజాశక్తి నందికొట్కూరు టౌన్

టిడిపి ప్రభుత్వ హయాంలోనే టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి మల్యాల గ్రామాన్ని దత్తత తీసుకున్నారని, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని 4వ వార్డు సభ్యులు టి.అంజిబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. టిడిపి ప్రభుత్వం హయాంలోనే సిసి రోడ్లు, వీధిలైట్లు, ఎల్ఇడి లైట్లు ఏర్పాటు చేశారని తెలిపారు. జడ్‌పిహెచ్ హైస్కూల్ సొంత నిధులతో మైదానం పూర్తి చేశారని చెప్పారు. మల్యాల అడ్డ రోడ్డు నుంచి మల్యాల గ్రామం వరకు 30 అడుగుల బిటి రోడ్డు వేయించారని తెలిపారు. గతేడాది రబీ సీజన్‌లో పంటలు ఎండిపోతున్న సమయంలో ఎత్తిపోతల నుంచి నీరు విడిపించినట్లు చెప్పారు. అలాగే టిడిపి హయాంలోనే మల్యాల గ్రామంలో పైపులైను మరమ్మతులు, కొత్త బోర్లు వేయించినట్లు వివరించారు.

సర్పంచుల కృషి ఫలించింది

- సర్పంచి శేషమ్మ, టిడిపి నాయకులు నాగశేషులు

ప్రజాశక్తి - పగిడ్యాల

వైసిపి ప్రభుత్వాన్ని ఓడించాలని సర్పంచులు చేసిన కృషి ఫలించిందని ప్రాతకోట సర్పంచి పిట్టల శేషమ్మ, టిడిపి నాయకులు పిట్టల నాగశేషులు తెలిపారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం సర్పంచులతో చెలగాటమాడుకొందని, గ్రామ పంచాయతీ నిధులను దుర్వినియోగం చేసిందని విమర్శించారు. 14, 15వ ఆర్థిక సంఘం నిధులను దారి మళ్లించి సర్పంచులకు తెలియకుండా ఆ నిధులను వాడుకుందని విమర్శించారు. నిత్యం గ్రామ ప్రజలతో సత్సంబంధాలను గ్రామపంచాయతీ అభివృద్ధికి కృషి చేసే సర్పంచులను భిక్షమెత్తుకునేలా చేసిన వైసిపి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సర్పంచులకు పూర్తి బాధ్యతలు అప్పజెప్పి చంద్రబాబు గ్రామాల అభివృద్ధికి తోడ్పాటునందించారని చెప్పారు. రాష్ట్రంలోనే గాక నియోజవర్గంలో కూడా టిడిపికి భారీ మెజార్టీని ఓటర్లు కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలోనే 164 సీట్లను కూటమికి కట్టబెట్టిన ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి మళ్లీ పూర్వవైభవం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు ఇన్‌ఛార్జ్ గౌరు వెంకట్‌రెడ్డి సహకారంతో నందికొట్కూరు నియోజవర్గంలో ఎమ్మెల్యేగా గిత్త జయ సూర్య భారీ మెజార్టీతో గెలుపొందారని అన్నారు. ప్రాతకోట గ్రామంలో టిడిపికి మెజార్టీని అందించిన ఓటరు మహాశయులకు, నందికొట్కూరు నియోజవర్గంలోని టిడిపిని భారీ మెజార్టీతో గెలిపించిన ఓటర్లకు, టిడిపి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

మాట్లాడుతున్న సర్పంచి శేషమ్మ, టిడిపి నాయకులు నాగశేషులు

ప్రమాణ స్వీకార శుభాకాంక్షలు

- టిడిపి మండల కన్వీనర్ జి.రవీంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి పాములపాడు

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అత్యధిక సీట్లు సాధించి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు టిడిపి మండల కన్వీనర్ జి.రవీంద్రనాథ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నందికొట్కూరు అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన నంద్యాల టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డికి, నేడు నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రమాణం స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎమ్మెల్యే జయసూర్యకు శుభాకాంక్షలు

- టిడిపి మండల మాజీ అధ్యక్షులు హరినాథ్ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

నందికొట్కూరు ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకు టిడిపి మండల మాజీ అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రం విడిపోయాక నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధికి ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, నందికొట్కూరు అభివృద్ధికి కృషి చేస్తున్న టిడిపి నంద్యాల పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మాండ్ర శివానందరెడ్డికి, ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేస్తున్న గిత్త జయసూర్యకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజాశక్తి
తెలుగు దినపత్రిక
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత
ప్రమాణస్వీకార ప్రత్యేక అనుబంధం
8 పేజీలు జూన్ 2024

సమగ్ర అభివృద్ధికి చర్యలు

- ప్రజలకు అందుబాటులో ఉంటాం
- నియోజకవర్గంలో సాగు,తాగుటి సౌకర్యాలకు ప్రాధాన్యత
- ప్రజాశక్తితో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

'పాణ్యం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మెల్యేగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. నియోజక వర్గంలో సాగు, తాగునీటికి ప్రాధాన్యత ఇస్తాను. అలగనూరు, గోరుకల్లు రిజర్వాయర్, సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు పెద్దమొత్తంలో మంజూరు చేయించి పూర్తి చేస్తాను. పరిశ్రమల స్థాపనకు అవసరమైన నీటిని లిఫ్ట్ ద్వారా అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సరైన ప్రణాళికలు రూపొందిస్తాం. యువత ఉపాధికి తగిన చర్యలు తీసుకుంటాం.' అని పాణ్యం టిడిపి ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ఆమె ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

(వార్త 2వ పేజీలో...)

సమగ్ర అభివృద్ధికి చర్యలు

- ప్రజలకు అందుబాటులో ఉంటాం
- నియోజకవర్గంలో సాగు,తాగుటి సౌకర్యాలకు ప్రాధాన్యత
- ప్రజాశక్తితో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

గౌరు వెంకట్ రెడ్డి, గౌరు చరితా రెడ్డి దంపతులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

'పాణ్యం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎమ్మెల్యేగా ఎల్లవేళలా అందుబాటులో ఉంటాను. నియోజకవర్గంలో సాగు, తాగునీటికి ప్రాధాన్యత ఇస్తాను. అలగనూరు, గోరుకల్లు రిజర్వాయర్, సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు పెద్దమొత్తంలో మంజూరు చేయించి పూర్తి చేస్తాను. పరిశ్రమల స్థాపనకు అవసరమైన నీటిని లిఫ్ట్ ద్వారా అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సరైన ప్రణాళికలు రూపొందిస్తాం. యువత ఉపాధికి తగిన చర్యలు తీసుకుంటాం.' అని పాణ్యం టిడిపి ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి అన్నారు. ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేయడానికి ముందు ఆమె ప్రజాశక్తికి ఇంటర్వ్యూ ఇచ్చారు.

మూడోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం పట్ల ఎలాంటి అనుభూతులు పొందారు?.

గౌరుచరిత: 2004, 2014, 2024 లో ఎమ్మెల్యేగా విజయం సాధించాను. పాణ్యం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించారు. ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారి సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తాం. అత్యధిక మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తాను. ఎప్పుడు ఎవరికి ఏ సమస్య వచ్చినా నన్ను కలిసి పరిష్కరించుకోవాలని ప్రజలందరికీ విజ్ఞప్తి.

మీ గెపునకు ప్రధాన కారణాలేంటి?

గౌరుచరిత: రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్నా, అభివద్ధి చెందాలన్నా నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని నమ్మిన ఆంధ్రప్రదేశ్ ప్రజలు 164 ఎమ్మెల్యేలను గెలిపించారు. ప్రధానంగా మాజీ ఎమ్మెల్యే పాణ్యం నియోజకవర్గంలో చేసిన అరాచ కాలు, భూకబ్జాలను ప్రజలు గమనించారు. అందుకే టిడిపికి పాణ్యం ఎమ్మెల్యేగా నన్ను 40, 591 ఓట్లు మెజార్టీతో గెలిపించారు.

కల్లూరు అర్బన్ 16 వార్డులలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది ఈ సమస్యను పరిష్కరించేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

గౌరుచరిత: కల్లూరు అర్బన్ 16 వార్డులలో తాగునీటి సమస్య చాలా తీవ్రంగా ఉంది. కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ16 వార్డుల నుంచి పన్నుల రూపేనా అధిక ఆదాయం సమకూరుతుంది. తాగునీటి సమస్యను పరిష్కరించడంలో , విస్తరిస్తున్న కాలనీల్లో అభివద్ధి చేయడంలో కార్పొరేషన్ అధికారులు పూర్తిగా విఫలం చెందారు. ఈ రెండు సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులను మంజూరు చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను. ఈ కాలనీలలో ఎప్పుడు పడితే అప్పుడు సమయపాలన లేకుండా అర్ధరాత్రి సమయంలో తాగునీరు సరఫరా చేస్తున్నారు. తాగునీటి సమస్యను సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి కొత్త సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించి ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చూస్తాను.

పరిశ్రమల హబ్ ఓర్వకల్లు ప్రాంతాన్ని అభివద్ధి చేసేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

గౌరుచరిత: ఓర్వకల్లు ప్రాంతాన్ని పరిశ్రమల హబ్‌గా అభివద్ధి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకో బోతున్నాం. 2014లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉన్న సమయంలో ఓర్వకల్ మండలంలో వేలాది ఎకరాలను సేకరించారు. ఈ భూములను కొత్తగా పరిశ్రమలను స్థాపించేందుకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు కేటా యిస్తున్నారు.

ఇప్పటికే ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన సోలార్ పరిశ్రమను చంద్రబాబు నాయుడు తీసుకువచ్చారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన నీటిని లిఫ్ట్ ద్వారా అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి సరైన ప్రణాళికలు రూపొందించి అభివద్ధి వైపు అడుగులు వేస్తాం.

నిరుద్యోగులకు ప్రజలకు ఉద్యోగులకు ఉపాధి అవకాశాలు ఎలా కల్పిస్తారు?

గౌరుచరిత: ఓర్వకల్లు ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేయించి స్థానిక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తాం. వీలైనంతవరకు ఎక్కువ పరిశ్రమలను రాబట్టేందుకు ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రితో మాట్లాడి పరిశ్రమలను స్థాపించేందుకు కృషి చేస్తాను..

హంద్రీ నీవా కాలువ ద్వారా చెరువులకు నీటిని నింపే చర్యలు తీసుకుంటున్నారా?

గౌరుచరిత: 2014లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ప్రతి ఏడాది తడకనపల్లి చెరువుకు నీటిని నింపినాం. నాడు ప్రభుత్వ సహకారం ఏమీ లేదు. అయితే దాతల సహకారంతో తడికనపల్లి చెరువుకు నీళ్లు అందించాం. అయితే ప్రస్తుతం అధికార పార్టీ సహకారం పుష్కలంగా అందుతుంది. దీంతో హంద్రీ నీవా కాలువకు అందుబాటులో ఉన్న చెరువులన్నింటికీ నీటితో నింపుటకు చర్యలు తీసుకుంటాం.

గడివేముల మండలానికి నీటి అవసరాలు తీర్చే అలగనూరు రిజర్వాయర్ కట్ట దెబ్బతిన్నది దీనికి మరమ్మతులు చేయించి ప్రజల అవసరాలు తీరుస్తారా?

గౌరుచరిత: అలగనూరు రిజర్వాయర్ కట్ట కుంగిపోయి చాలా ఏళ్లు అయింది. గత ప్రభుత్వం కట్ట మరమ్మతులు చేయించలేక చేతులు ఎత్తేసింది. దీంతో రిజర్వాయరులో నీటి నిలువలు లేవు. గత మూడేళ్లుగా ప్రజలు నీటి కష్టాలు ఎదుర్కొన్నారు. అయితే కట్ట మరమ్మతుల కోసం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

గడివేముల మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ఏలాంటి చర్యలు తీసుకుంటారు?

గౌరుచరిత: గడివేముల మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రంగా ఎదురవుతుంది. గ్రామ పెద్దలు అధికారులతో చర్చించి బైపాస్ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయించి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తాను సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తాం.

గోరుకల్లు రిజర్వాయరులో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోతుంది. ప్రధాన కారణం రిజర్వాయర్ కట్ట దెబ్బతింది. మీరు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?.

గౌరుచరిత: గోరకల్లు రిజర్వాయరు కట్ట దెబ్బ తిన్నది వాస్తవం. దీనికి నాసిరకం పనులు చేయడం వల్ల రిజర్వాయరులో నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయింది. దెబ్బతిన్న రిజర్వాయర్ కట్ట ఎప్పుడు డ్యామేజ్ అవుతుందో అని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నీటి సామర్థ్యం పెంచేందుకు రిజర్వాయర్ కట్ట మరమ్మతులు నాణ్యతతో కూడిన పనులు చేయిస్తాం. రిజర్వాయరుకు ఏర్పాటు చేసిన తూములు కూడా సరిగా లేవు. ఈ పనులలోను నాణ్యత ప్రమాణాలు లోపించాయి. తూములను కూడా పరిశీలించి నాణ్యతతో కూడిన పనులు చేయిస్తాం.

పాణ్యం మండల కేంద్రం అభివృద్ధికి దూరంగా ఉంది? అన్ని ప్రాంతాలలో భూకబ్జాలు అధికంగా ఉన్నాయి ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారు?.

గౌరుచరిత: పాణ్యం మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు శర వేగంగా చేపట్టి పూర్తి చేస్తాం. అలాగే భూ కబ్జాలతో అల్లాడిపోతున్న ప్రజలకు ఊరట నిచ్చేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి బాధితుల నుంచి దరఖాస్తులు అర్జీలు స్వీకరించి వారి సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించేందుకు కషి చేస్తాం.

సోలార్ పరిశ్రమ స్థాపనలో అనేక మంది రైతులకు భూముల నష్టపరిహారం అందలేదు. దీనిపై మీస్పందనేంటి?

గౌరుచరిత: సోలార్ పరిశ్రమ స్థాపనకు భూములు ఇచ్చిన రైతులందరికీ నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రధానంగా ఏ రైతుకు ఎంత నష్టపరిహారం రావాలో సమగ్రంగా అధికారులతో చర్చించి పరిశీలించి రైతులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తాం.

పాణ్యం ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో డిక్లరేషన్ ఫారం అందుకుంటున్న గౌరు చరితా రెడ్డి

ఎమ్మెల్యే గౌరుచరిత గురించి : ఉమ్మడి కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం కొణిదేల గ్రామం బాలనాగమ్మ, మల్లారెడ్డి దంపతులకు గౌరుచరిత 1971 ఆగస్టు 4న జన్మించారు. 10వతరగతి వరకు జిల్లాపరిషత్ కొణిదేలలో చదివాను. ఇంటర్, డిగ్రీ నందికొట్కూరులో పూర్తి చేశాను. 1998 డిసెంబర్ 8న గౌరు వెంకట్ రెడ్డిని వివాహం చేసుకున్నాను. వారికి ఇద్దరు సంతానం. రాజకీయాలు అంటే ఆమెకు పెద్దగా పట్టేవి కావు. వివాహం అయ్యాక కూడా రాజకీయాల గురించి వెంకట్‌రెడ్డి చూసుకునేవారు. 1999 నుంచి టిడిపి ఎమ్మెల్యేగా ఉన్న బైరెడ్డి రాజశేఖర్రెడ్డికి గౌరుకుటుంబానికి రాజకీయ వైరం ఉండేది. గౌరువెంకట్ రెడ్డి పై అప్పుడు టిడిపి వాళ్లు తప్పుడు కేసులు బనాయించారు. దాంతో జైలుకు వెళ్లారు. 2002 జనవరి 28న ఆయన జైలుకు వెళ్లారు. రాజశేఖర్‌రెడ్డి మరణించాక 2009 లో జగన్ నాయకత్వంలోని వైసిపిలో చేరారు. డీలిమిటేషన్‌లో నందికొట్కూరు ఎస్‌సికి రిజర్వు అయ్యింది. కొత్తగా ఏర్పడిన పాణ్యంకు ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కోవండలం వచ్చి చేరింది. 2014 ఎన్నికల్లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచారు. టిడిపి అధికారంలోకి వచ్చింది. ప్రతిపక్షంలో ఉన్నారు. 2019 ఎన్నికలప్పుడు టిడిపిలో చేరారు. ఆ ఎన్నికల్లో పాణ్యం నుంచి టిడిపి టికెక్ ఇచ్చారు. ఓడిపోయారు. ఈసారి గెలిచారు.

పాణ్యం ఎమ్మెల్యేగా 40, 591 ఓట్లు మెజార్టీతో వైసిపి స్థానిక ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై గెలుపొందిన గౌరుచరితరెడ్డి కొత్తచరిత్రను లిఖించారు. 2004లో నందికొట్కూరు నియోజకవర్గం నుంచి తొలిసారిగా గౌరు చరిత రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో జరిగిన డి లిమిటేషన్‌లో భాగంగా నందికొట్కూరు నియోజకవర్గం ఎస్‌సికి రిజర్వు అయింది. అదే సమయంలో ఒక్కో నియోజకవర్గం నుంచి ఒక్కో మండలాన్ని వేరుచేసి కొత్తగా పాణ్యం నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారు.అంటే ఆత్మకూరు నియోజకవర్గం నుంచి గడివేముల, నందికొట్కూరు నియోజకవర్గం నుంచి ఓర్వకల్లు, పాణ్యం నుంచి పాణ్యం, కోడుమూరు నుంచి కల్లూరు, కర్నూలు నియోజకవర్గం నుంచి కల్లూరు అర్బన్ ప్రాంతాలను సేకరించి పాణ్యం నియోజకవర్గంగా ఏర్పాటు చేశారు. 2009లో ఏర్పాట్లు చేసిన పాణ్యం నియోజకవర్గంలో టిడిపి నుంచి బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి పోటీ చేశారు. ఈ పోటీలో కాటసాని రాంభూపాల్ రెడ్డి గెలిచారు. అనంతరం 2014 లో రాష్ట్ర విభజన పరిణామాల్లో వైసిపి ఆవిర్భవించింది. వైసిపి తరపున గౌరు చరిత రెడ్డి, టిడిపి నుంచి ఏరాను ప్రతాపరెడ్డి, ఎస్‌డిపిఐ నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి పోటీ చేశారు. త్రిముఖ పోటీలో వైసిపి నుండి పోటీచేసిన గౌరు చరిత రెడ్డి గెలుపొందారు. 2019 ఎన్నికలలో వైసిపి నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి టిడిపి నుంచి గౌరు చరిత రెడ్డి పోటీ చేశారు. ఈ పోటీలో కాటసాని రాంభూపాల్ రెడ్డి గెలుపొందారు. ప్రస్తుతం 2024లో జరిగిన ఎన్నికలలో టిడిపి నుంచి గౌరు చరితరెడ్డి, వైసిపి నుంచి కాటసాని రాంభూపాల్ రెడ్డి పోటీ చేయగా 40, 591 ఓట్ల మెజారిటీతో గౌరు చరిత రెడ్డి సిట్టింగ్ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిపై విజయం సాధించారు. దీంతో ఆమె మూడోసారి ఎమ్మెల్యేగా గెలిచి చరిత్ర సృష్టించారు. మొదటిసారిగా కాంగ్రెస్ పార్టీ నుంచి రెండవసారి వైసిపి నుంచి మూడోసారి టిడిపి నుంచి విజయం సాధించి ఆయా పార్టీల జెండాలను ఎగురవేశారు. ఏ పార్టీ నుంచి పోటీ చేసినా ప్రజల మనసులను గెలిచి విజయ బావుటా ఎగురవేశారు.

ఆదిమ చరిత్రకు రక్షణ కరువు

- కేతవరం గుహల్లో ఆదిమానవుల లిపి, బొమ్మలు

ప్రజాశక్తి - కర్నూలు హాస్పటల్

క్రీస్తు పూర్వం పది వేల సంవత్సరాల క్రితం ఆది మానవులు సంచారం చేసిన అనవాళ్లను ఓర్వకల్లు మండలం కేతవరంలో గుర్తించారు. ఆది మానవుల జీవిత విశేషాలు, ఆచార వ్యవహారాలు, లిపి, వర్ణ చిత్రాలు చక్కగా కనబడుతున్నాయి. దశాబ్దాలుగా వాటిని పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఆదిమ చరిత్ర చెరిగిపోతున్నాయి. నాటి రాతలు, చిహ్నాలు, బొమ్మలు కేతవరం-కన్నమడకల గ్రామాల మధ్య కొండపై స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లాకు వచ్చిన కలెక్టర్లు సైతం చూసి పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. ప్రపంచంలో అతి పురాతనమైన నాగరికతగా చరిత్రలో మిగిలిన ఈజిప్టు, హరప్పా, మొహెంజొదారో కాలాని కన్నా ముందే ఈ ప్రాంతంలో ఆది మానవులు సంచరించినట్లు నాటి అవశేషాలను గుర్తించినా పాలకులకు అవేమీ పట్టడం లేదు.

వందేళ్ల కిందటే గుర్తించిన ఆంగ్లేయులు:

వేలాది సంవత్సరాల కిందటే కేతవరం సమీపంలోని కొండల్లో ఆది మానవులు నివసించారనే విషయాన్ని వంద సంవత్సరాల కిందట ఇక్కడ పని చేసిన ఆంగ్లేయులు గుర్తించారు. బ్రిటిష్ అధికారి రాబర్ట్‌బ్రూస్ ఆ విషయాన్ని వెలుగులోకి తెచ్చారు. నాటి నుంచి నేటి పాలకుల వరకు పరిరక్షించే విషయం విస్మరించారు. 1975లో కర్నూలు జిల్లా కలెక్టర్‌గా పని చేసిన కాశీ పాండ్యన్ చొరవతో ఈ గుహలు మరోసారి వెలుగులోకి వచ్చాయి. ఆయన ఇక్కడ పని చేసిన కాలంలో ఒక రోజు తహశీల్దార్లతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఈ ప్రాంతంలో పని చేసిన తహశీల్దారు కేతవరం గ్రామ సమీపాన ఒక రైతు పొలం దున్ను తుండగా గొయ్యి ఏర్పడి రైతు సహా రెండు ఎద్దులు భూమిలోకి కూరుకుపోయినట్లు కలెక్టర్‌కు వివరించారు. విషయం తెలుసుకున్న ఆయన ఈ ప్రాంతంలో పరిశోధన ప్రారంభిం చారు. ఈ విషయమై గ్రామంలో విచారించగా అంతకుముందు కాలంలో కూడా గ్రామంలో ఇలా భూమి కుంగిన ఘటనలు చోటు చేసుకున్నట్లు గ్రామస్థులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

కాలగర్భంలో కలిసిపోయిన గ్రామాలు:

కాశీ పాండ్యన్ కలెక్టరుగా వున్న కాలంలో కేతవరం గ్రామ సమీపాన గల కొండలు పరిశీలించగా అక్కడ కొన్ని గ్రామాల పేర్లు చెక్కి ఉండటం అధికారులు గుర్తించారు. ఈ పేర్లలో ప్రస్తుతం ఉన్న గార్గేయపురం, కేతవరంతో పాటు రంగరాజపురం అనే గ్రామాల పేర్లు ఉన్నట్లు గుర్తించారు. మొదటి, రెండు గ్రామాలు ప్రస్తుతం అవే పేర్లతో కొనసాగుతుండగా మూడో గ్రామం రంగరాజపురం భూమిలోకి కుంగి కాలగర్భంలో కలిసిపోయినట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో మరో రెండు గ్రామాలు కూడా భూమిలోకి కుంగిపోయినట్లు కలెక్టర్ దృష్టికి వచ్చింది. భౌగోళిక పరిశోధన ప్రకారం ఒకప్పుడు పెన్నానది తుంగభద్ర నదితో కలిసేదని, వేల సంవత్సరాల కిందట వచ్చి వరదల్లో కర్నూలు నంద్యాల మార్గంలోని 16 గ్రామాలు నీట మునిగి కాలగర్భంలో కలిసి కనుమరుగయ్యాయని భూగర్భ పరిశోధకుల అభిప్రాయం. పెన్నానది తన దిశ మార్చుకున్నట్లు కలెక్టర్ భావించారు. ఈ నేపథ్యంలోనే పరిశోధన సాగించిన ఆయనకు కేతవరం కొండల్లో ఎర్రని వర్ణంలో రాతలు, చిత్రించిన బొమ్మలు కనిపించాయి. వీటి విషయమై హైదరాబాద్‌లోని పురావస్తుశాఖను ఆయన సంప్రదించగా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి.

ఒకనాటి కేదారవనమే : త్రేతా యుగంలో కేతవరం గ్రామాన్ని కేదారవనంగా పిలిచేవారు. సాకేత సార్వ భౌముడు శ్రీరాముడు కేదారవనంలో సంచరించినందుకు ఈ గ్రామానికి పేరు వచ్చింది. అనంతర కాలంలో కేతవరంగా మారిందని గ్రామస్థుల కథనం. రాజుల కాలంలో గ్రామంలోకి దోపిడీ దొంగలు వస్తుండటంతో ప్రజల రక్షణకు గ్రామం మధ్యలో నిర్మించిన బురుజు ఇప్పటికి ఉంది. ఈ విషయం తెలిసిన పురావస్తు శాఖ గ్రామ పరిసరాల్లో పరిశీలించగా 40 సంవత్సరాల కిందటే ద్రావిడుల కాలం నాటి పనిముట్లు, వ్యవసాయ పరికరాలు లభించాయి. నేటికీ ఈ ప్రాంతంలో శిథిలావస్థకు చేరిన కుండలు, పరికరాలు లభ్యమౌతుండటం విశేషం.

వేల ఏళ్ల కిందట ఇక్కడ కన్వమహర్షి ఆశ్రమం ఉండేదని, రాజగురువు ఇక్కడ రాజ కుమారులకు విద్యలు నేర్పే వారని కొందరు గ్రామానికి చెందిన వృద్ధులు తమ పెద్దల మాటగా చెబుతుండేవారు. కన్వమహర్షి ఆశ్రమం ఈ ప్రాంతంలో ఉన్నందుకే కేతవరం పక్క గ్రామానికి కన్నమడకల అనే పేరు వచ్చిందని గ్రామస్థులు తెలిపారు.

బావిలో శివాలయం:

కేతవరం గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలోని లింగన్న బావి వేల ఏళ్ల కిందట నిర్మించిందే. బావిలో శివాలయం ఉంది. బావిలోని జలాన్ని పవిత్ర జలంగా నేటికీ ఇక్కడి ప్రజలు భావిస్తారు. ఆలనా పాలనా లేని బావి, దేవాలయం రెండు శిథిలావస్థలోకి చేరాయి. నాటి కలెక్టర్ చేసిన కృషికి కొనసాగింపు లేక ప్రాచీన నాగరికతకు అద్దం పడుతున్న ఈ ప్రాంతాలను కనీసం పట్టించుకునే వారు నేడు కరవయ్యారు.

20 ఏళ్లుగా బోర్డుకే పరిమితం:

20 సంవత్సరాల కిందట ఈ ప్రాంతంలో భారత ప్రాచీన అవశేషాల పరిరక్షణ చట్టం 1961 సూచించే బోర్డును ఏర్పాటు చేసి పురావస్తు శాఖ చేతులు దులుపుకుంది. బోర్డు కూడా ప్రస్తుతం శిథిలావస్తకు చేరింది.

క్రీస్తు పూర్వం 8 వేల ఏళ్ల నాటివి: కేతవరంలో బయట పడిన లిపి, బొమ్మలు క్రీస్తు పూర్వం 8 వేల ఏళ్ల నాటి ద్రావిడ నాగరికతకు చెందినవని పురావస్తుశాఖ వారు నాటి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని ఆయన రచించిన "ది హెరిటేజ్" గ్రంథంలో కూడా పొందుపరిచారు. కొండల్లో నాటి ద్రావిడులు చిత్రలిపితో తమ సాంకేతాలను నేటితరం వారికి స్పష్ట పరిచారని ఆయన అభిప్రాయ పడ్డారు. నేటికి ద్రావిడ నాట్య భంగిమలు తెలిపే చిత్రాలు, కప్ప శస్త్ర చికిత్స విధానాలు తెలిపే చిత్తరువులు ఈ ప్రాంతంలో దర్శనమిస్తాయి. జీవశాస్త్రంలో, శస్త్ర చికిత్సలో ద్రావిడులు ముందున్నారనే విషయం చిత్రాల ద్వారా వ్యక్తమౌతుంది. మనిషి శరీర అవయవాల ఉనికిని స్పష్ట పరిచేందుకు కప్పను వినియో గించుకున్నట్లు చిత్రాలు తెలుపుతున్నాయి.

రోడ్డు సౌకర్యం కరువు : ఆది మానవులు నివసించిన కేతవరం గుహలను సందర్శించ డానికి ఇప్పటికీ రోడ్డు సౌకర్యం లేదు. ఆదిమానవుల లిపి, చిత్రాలు, ప్రకృతి అందాలు, వెలుగులోకి వచ్చి అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలి. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి. కేతవరం నుంచి కన్నమడకలకు రోడ్డు నిర్మాణం చేపడితే తిరుపతికి వెళ్లి వచ్చే ఇతర రాష్ట్ర పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులు ఆదిమానవులు సంచరించిన ప్రాంతాలను తిలకించేందుకు సులభతరం అవుతుంది. ఓర్వకల్లు కన్నమడకల మీదుగా కేతవరం గ్రామం కేవలం 8 నుంచి 10 కిలోమీటర్లలోపు ఉంటుంది. రోడ్డు సౌకర్యం కల్పిస్తే ఈ ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుంది. ఆదిమానవుల ప్రాచీన చరిత్ర ఈ ప్రాంతంలో దాగి ఉందని పదివేళ్ల సంవత్సరాల క్రితం పలు అంశాలను ప్రపంచానికి చాటి చెప్పే చరిత్ర ఇక్కడ దాగి ఉందని కేతవరం గ్రామస్తులు పేర్కొంటున్నారు.

ప్రకృతి అందాల నడుమ ఓర్వకల్లు రాతివనాలు



జిల్లా ప్రకృతి ఒడిలో సహజసిద్ధమైన అందాల సోయగాలు అనేకం ఉన్నాయి. అలాంటి వాటిలో కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి పక్కనే ఓర్వకల్లు సమీపంలో వివిధ ఆకృతుల్లో రాతి వనాలు ఉన్నాయి. ఈ రాతి వనాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. కర్నూలు పట్టణానికి కేవలం 20 కిలోమీటర్ల దూరంలో ఈ రాతివనాలు ఉన్నాయి. అయితే ఈ జాతీయ రహదారి గుండా తిరుపతికి వెళ్లే వారు రాతి వనాల వద్ద కొద్దిసేపు విశ్రాంతి తీసుకుంటుంటారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పున్నమి రెస్టారెంట్‌లో సేద తీరుతూ రాతి వనాల అందాలను ఆస్వాదిస్తుంటారు. ఈ రాతివనాలను కర్నాటక, మహారాష్ట్రలకు చెందిన పర్యాటకులు ఎక్కువగా సందర్శి స్తుంటారు. విఐపిలు, ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పండగలు, సెలవు దినాల్లో అధికంగా వచ్చి తిలకిస్తుంటారు. ఎపి టూరిజం వారు 2005 సెప్టెంబర్ నెలలో హరిత రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. పర్యాటక శాఖ అభివృద్ధి ఛైర్మన్ ఇటీవల రాక్‌గార్డెన్‌ను సందర్శించారు. మ్యూజియం, రెండు కొండల మధ్య రాక్‌వే, చెరువులో బోటింగ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మని ప్రకటించారు. పురాతన కొండల మధ్య నీటితో కళకళలాడే చెరువు ఉంది. అద్భుతమైన శిల్పా చాతుర్యంతో మలిచినట్లు కనిపించే గుట్టల్లోని వివిధ ఆకృతులు, వర్షపునీటితో లోయలు శోభాయమానంగా దర్శనమిస్తాయి. పచ్చిక బయళ్లు, పక్షుల కిలకిలరావాలు, చల్లని పిల్లగాలుల పలకరింపులు, పర్యాటకులను ఎంతో ఆహ్లాదాన్ని కలిగిస్తున్నాయి. నన్నూరు, పూడిచెర్ల, మీదివేముల, లొద్దిపల్లె, కేతవరం, కాల్వబుగ్గ, కొమ్ముచెరువు వరకు విస్తరించి ఉన్న ఎర్రమల కొండల్లో సినీపరిశ్రమ అప్పుడప్పుడు ఇక్కడికి వచ్చి చిత్రాలను నిర్మిస్తుంటారు. ఇటీవల ఇక్కడ నిర్మించిన చిత్రాల్లో బాహుబలి అత్యంత ప్రజాదరణ పొందింది. సెలవు దినాల్లో పిల్లలతో పాటు తల్లిదండ్రులు ఈ ప్రాంతాన్ని సందర్శించి సరదా సంతోషాల తో గడుపుతుంటారు. పర్యాటకుల సౌకర్యార్థం ఎపి టూరిజం వారు 20 ఎసి, నాన్ ఎసి గదులను నిర్మించారు. ఇంకా బోటింగ్ సౌకర్యం వంటి వాటిపై దృష్టి సారించాలని పర్యాటకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పాణ్యం నియోజకవర్గంలో సమస్యల తిష్ట

- నియోజకవర్గ అభివృద్ధి పట్టని గత పాలకులు

- ఏళ్లుగా పాతుకుపోయిన సమస్యలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గంలో సమస్యలు తిష్ట వేశాయి. ఏళ్లుగా గత పాలకులు అభివృద్ధికి చర్యలు తీసుకోకపోవడంతో సమస్యలు పాతుకుపోయాయి. గత పాలకుల నిర్లక్ష్యంతో ప్రజలకు సమస్యలు తప్పడం లేదు. కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వంలో పాలకులు అయినా ఈ సమస్యలను పరిష్కరిస్తారని నియోజకవర్గ వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు..

ఒండు జిల్లాల్లో ఉన్న పాణ్యం నియోజకవర్గం అభివృద్ధికి నోచడం లేదు. గత పాలకుల నిర్లక్ష్యంతో సమస్యలు తిష్ట వేశాయి. కల్లూరు మండలంలో మంచినీరు, రోడ్ల సమస్య తీవ్రంగా ఉంది. చిన్నరాయునితిప్ప రిజర్వాయర్ పూర్తయినా కాలువలు లేవు. ఎల్ఎల్‌సి నీటిని గాజులదిన్నె ద్వారా నింపాలని అనుకున్నా పనులు అసంపూర్తిగా ఉన్నాయి. కాలువలు కూడా పూర్తి కావడం లేదు. హంద్రీ నది పరివాహక ప్రాంతమైన తొగర్చేడు దగ్గర రిజర్వాయర్ నిర్మిస్తే తాగునీటి సమస్య, సాగునీటి సమస్య పరిష్కరించవచ్చు. ఉలిందకొండ చెరువును హంద్రీనీవా సుజల స్రవంతి నీటి ద్వారా నింపితే వందల ఎకరాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉంది. ఉలిందకొండ చెరువును నింపితే బొల్లవరం, బస్తిపాడుకు సాగునీరు, లక్ష్మీపురం, పందిపాడు, పెద్దపాడుకు గ్రామాల్లో తీవ్రంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించవచ్చు. తుంగభద్ర పైపులు లీక్‌కావడం వల్ల లక్ష్మీపురానికి కలుషిత నీరు వస్తున్నాయి. గతంలోనూ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు.

ఓర్వకల్లు మండలంలో పరిశ్రమల హబ్ ఏర్పాటు చేస్తామన్నా పరిశ్రమల జాడ లేదు. దీంతో స్థానికులకు ఉపాధి లేకుండా పోయింది. పరిశ్రమల ఏర్పాటు పేరుతో ఎపిఐఐసి భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. హంద్రీ నది పక్కనే ఉన్న ప్రాంతాలకు తాగునీరు, సాగునీరు కరువయ్యాయి. స్టీల్ పరిశ్రమ పేరుతో 20వేల ఎకరాలకు పైగా భూములు తీసుకున్నారు. వాటికి సరైన పరిహారం ఇవ్వడం లేదు. వ్యవసాయ భూములను తీసుకోవడం వల్ల ఆ ప్రాంత ప్రజలు సుదూర ప్రాంతాలకు వలస వెళుతున్నారు. ఉయ్యాలవాడలో గ్రీన్‌కో సోలార్ పరిశ్రమ పేరుతో 2వేల ఎకరాలను తీసుకున్నారు. దాంతో పశువులకు మేత లేని పరిస్థితి ఏర్పడింది. చివరికి ఊరు ఖాళీ చేయాల్సిన దుస్థితి తలెత్తింది. విద్యుత్ తీసుకుపోవడానికి కోడుమూరు వరకూ టవర్లను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో సాగునీటి బోర్లు వేసుకోవడానికి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. భూముల ధరలు కూడా పడిపోయాయి. ఉపాధినిచ్చే పరిశ్రమలు రావడం లేదు.

పాణ్యం మండలం పిన్నాపురంలో పవన, సోలార్ పేరుతో గ్రీన్‌కో పరిశ్రమను ఏర్పాటు చేస్తున్నారు. పేదలు దగ్గర భూములు తీసుకుని పట్టాలు లేవనే పేరుతో వారికి పరిహారం ఇవ్వడం లేదు. కొండజూటూరు వద్ద నానో కెమికల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని చూస్తే గ్రామస్థులు అడ్డుకోవడం, పోరాటాల వల్ల వెనక్కి తగ్గారు. గోరుకల్లు వద్ద 12 టిఎంసిల సామర్థ్యంతో రిజర్వాయర్‌ను నిర్మించారు. ప్రస్తుతం 3 టిఎంసిల నీటిని మాత్రమే నిల్వ చేస్తున్నారు. రిజర్వాయర్ నుంచి నీళ్లు ఇళ్లలోనికి బుగ్గలుగా రావడంతో ఇళ్లు దెబ్బతింటున్నాయి. పాణ్యం, ఓర్వకల్లు మండలాల్లో నకిలీ పత్తి విత్తనాలు రైతులను నిండా ముంచుతున్నాయి.

గోరుకల్లు రిజర్వాయర్

గడివేముల మండలంలో గతంలో గని, పైసోముల ప్రాంతాల్లో సోలార్ కోసం భూములను లాక్కున్నారు. పరిహారం ఇవ్వడం లేదు. గతంలో 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్ రెడ్డి తాగునీరు, రోడ్ల సమస్యలను పరిష్కరించలేదు. మారుమూల గ్రామాలకు రోడ్లు లేక వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ఎమ్మెల్యేగా ఉన్న కాటసాని రాంభూపాల్‌రెడ్డి భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయకపోగా పేదల భూములు లాక్కున్నారన్న ఆరోపణలు వెల్లువెతున్నాయి. కొత్తగా ఏర్పడిన టిడిపి ప్రభుత్వంలో పాలకులు అయినా ఈ సమస్యలను పరిష్కరిస్తారని నియోజకవర్గ వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

మైనారిటీల సంక్షేమానికి చర్యలు

ఎక్స్ కో ఆప్షన్ నెంబర్ ఎస్.షంషుద్దీన్

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం ముస్లింల సంక్షేమానికి అన్నివిధాలుగా చర్యలు తీసుకుంటుందని ఎక్స్‌కో ఆప్షన్ మెంబర్, టిడిపి నాయకులు షంషుద్దీన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మైనార్టీల రిజర్వేషన్లను పరిరక్షిస్తామన్నారు.

వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి కృషి

టిడిపి పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షులు టి. విజయుడు

రాష్ట్రంలో గత జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హయాంలో వెనుకబడిన సంక్షేమాన్ని విస్మరించిందని తెలుగుదేశం పార్టీ పాణ్యం బిసి సెల్ ఉపాధ్యక్షులు టి.విజయుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వం హయాంలో అనేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి ఒక పైసా కూడా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం బిసిల సంక్షేమానికి ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు.

పేదల సంక్షేమమే ధ్యేయం

టిడిపి నంద్యాల పార్లమెంటు మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులుఎస్.ఖాజామియ్య

రాష్ట్రంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన, ఎన్‌డిఎ ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని టిడిపి నంద్యాల పార్లమెంటు మైనార్టీ విభాగం ఉపాధ్యక్షులు ఖాజామియ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అన్నిటిని అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

జనసేన మండల అధ్యక్షుడు ఏశపోగు బజారి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

జనసేన వ్యవస్థాపకులు కె.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో కల్లూరు మండలంలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి జరుగుతోంది. జనసేన పార్టీని యువకులు మహిళలు ఆదరిస్తున్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు వీర మహిళల సహకారంతో ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేసి కమిటీలు చేసేందుకు జిల్లా నాయకుల సహకారంతో ముందుకు వెళ్తున్నాం. ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ చింత సురేష్ బాబు ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యం చేసి జనసేన వైపు మళ్లించేందుకు కృషి జరుగుతుంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం గ్రామీణ ప్రాంతంలో జనసేనను పటిష్ట పరిచేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం.

యువత సంక్షేమానికి పెద్ద పీట

తెలుగు యువత పాణ్యం అధ్యక్షులు జి గంగాధర్ గౌడ్

ప్రజాశక్తి కర్నూలు హాస్పిటల్

అఖండ మెజారిటీతో రాష్ట్రంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం యువత సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలుగుయువత పాణ్యం అధ్యక్షులు జి. గంగాధర్ గౌడ్ అన్నారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరిత ప్రమాణస్వీరం సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. ఆయన మాటల్లో... ముఖ్య మంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే మెగా డీఎస్సీ ఫైలు పై సంతకం చేసి నిరుద్యోగులకు అండగా నిలిచారు. గత ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో యువతకు ఎలాంటి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించలేదు. దీంతో లక్షలాది మంది యువకులు కూటమి వైపు మొగ్గు చూపారు. యువకులు కూటమి ప్రభుత్వంపై పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పాలన చేయడం జరుగుతుంది. అలాగే గత ఐదేళ్ల కాలంలో టిడిపి పిలుపు ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పాణ్యం నియోజకవర్గంలో విజయవంతం చేశాం. నిరుద్యోగ యువతీ యువకులకు అండగా నిలిచి వైసిపి ప్రభుత్వంపై అనేక పోరాటాలు, ఉద్యమాలు నడిపించాం. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి విశేష కృషి చేస్తారని అందుకు కూటమి ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుంది. రాబోయే రోజుల్లో తెలుగు యువత నిరుద్యోగులకు అండగా నిలిచి వారి సంక్షేమానికి కృషి చేస్తుంది.

జనాభాలో కర్నూలు..విస్తీర్ణంలో నంద్యాల

- మారిన ఉమ్మడి జిల్లా స్వరూపం, లెక్కలు- అటవీ, ఖనిజ సంపద అంతా నంద్యాలలోనే

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

జిల్లాల పునర్విభజనతో ఉమ్మడి కర్నూలు జిల్లా స్వరూపం, లెక్కలు మారాయి. జనాభాలో కర్నూలు జిల్లా ఎక్కువగా ఉండగా విస్తీర్ణంలో నంద్యాల జిల్లా అధికంగా ఉంది. అటవీ, ఖనిజ సంపద దాదాపు అంతా నంద్యాల జిల్లాలోనే ఉన్నాయి....

హంద్రీ, తుంగభద్ర, కుందూ, వేదవతి నదులు పరవళ్లు తొక్కుతున్న నేల..నల్లమల అందాలు కలిగిన గడ్డ..పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా ప్రత్యేక ముద్ర వేసుకున్న కర్నూలు జిల్లా రెండుగా విడిపోయింది. 26 మండలాలతో కర్నూలు జిల్లా, 29 మండలాలతో నంద్యాల జిల్లాగా ఏర్పడ్డాయి. జిల్లాల విభజన తరువాత ఉమ్మడి కర్నూలు జిల్లా స్వరూపం, లెక్కలు మారిపోయాయి. జనాభా పరంగా కర్నూలు జిల్లా పెద్దది కాగా విస్తీర్ణం పరంగా నంద్యాల జిల్లా పెద్దదిగా అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం గతంలో విడుదల చేసిన తొలి గెజిట్ ప్రకారం 23.66 లక్షల మంది జనాభాతో రాష్ట్రంలోనే అత్యధిక జనాభా కలిగిన జిల్లాగా కర్నూలు నిలిచింది. తాజాగా విడుదల చేసిన తుది గెజిట్ నోటిఫికేషన్‌లో పాణ్యం, గడివేముల మండలాలను నందాల్య జిల్లాలో కలపడంతో ఆ మండలాల్లోని 95 వేల జనాభా నంద్యాల జిల్లాలో కలిసింది. దీంతో కర్నూలు జిల్లా 22.71 లక్షల మంది జనాభాతో మూడో అత్యధిక జనాభా కలిగిన జిల్లాగా ఏర్పాటైంది. నంద్యాల జిల్లాలో 17.818 లక్షల మంది జనాభా ఉన్నారు. విస్తీర్ణం పరంగా కర్నూలు జిల్లా 7,980 చదరపు కిలో మీటర్లు ఉండగా నంద్యాల జిల్లా 9,682 చదరపు కిలో మీటర్ల విస్తీర్ణంలో ఉంది. అటవీ, ఖనిజ సంపద మొత్తం దాదాపుగా నంద్యాల జిల్లాలోకే వెళ్లింది. కర్నూలు జిల్లాలో అటవీ విస్తీర్ణం 38,991 హెక్టార్లు ఉండగా నంద్యాల జిల్లాలో 3,01,678 అటవీ విస్తీర్ణం ఉంది. కర్నూలు జిల్లాలో ఏటా 0.018 లక్షల ఖనిజ సంపద వెలికితీస్తుండగా నంద్యాల జిల్లాలో ఏటా ఏకంగా 45.53 లక్షల టన్నులు వెలికితీస్తున్నారు. నియోజవర్గాలు, సాగుభూమి, రెవెన్యూ గ్రామాలు, కుటుంబాలు, ఆర్ అండ్ బి రోడ్లు, వ్యవసాయ మార్కెట్లు కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఉండగా మండలాలు, మండల పరిషత్‌లు, గ్రామ పంచాయతీలు, అక్షరాస్యత, వర్షపాతం పరంగా నంద్యాల జిల్లా అధికంగా ఉంది.

అంకెల్లో జిల్లాల స్వరూపం...

అంశం	కర్నూలు	నంద్యాల
నియోజకవర్గాలు	7 ప్లస్ 2 మండలాలు	6 ప్లస్ 2
మండలాలు	26	29
మండల పరిషత్‌లు	25	28
రెవెన్యూ గ్రామాలు	472	449
గ్రామ పంచాయతీలు	484	489
వ్యవసాయ మార్కెట్లు	8	7
జనాభా	22.71లక్షలు	17.81లక్షలు
కుటుంబాలు	7,20,043	5,88,438
అక్ష్యరాస్యత శాతం	49.72	56.28
విస్తీర్ణం	7,980 చకిమీ	9,682 చకిమీ
అటవీ విస్తీర్ణం	38,991 హెక్టార్లు	3,01,678 హెక్టార్లు
ఆర్ అండ్ బి రోడ్లు	2009 కిమీ	1400 కిమీ
సాగుభూమి(హెక్టార్లలో)	5.39లక్షలు	3.67లక్షలు
వర్షపాతం	522 మిమీ	784.1 మిమీ

కర్నూలు జిల్లా

విస్తీర్ణం : 8,507 చకిమీ

జనాభా : 23.66 లక్షలు

రెవెన్యూ డివిజన్లు : 2 కర్నూలు, ఆదోని.

నియోజకవర్గాలు : 7 (పాణ్యంలోని 2 మండలాలు)

కర్నూలు, పాణ్యంలోని రెండు మండలాలు. కోడుమూరు, పత్తికొండ, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు.

మండలాలు : 28

కల్లూరు, ఓర్వకల్లు, సి.బెళగల్, గూడూరు, కర్నూలు అర్బన్, కర్నూలు రూరల్, కోడుమూరు, క్రిష్ణగిరి, వెల్దుర్తి, ఆదోని, మంత్రాలయం, పెద్దకడబూరు, కోసిగి, కౌతాళం, ఆలూరు, దేవనకొండ, హొళగుంద, హాళహర్వి, ఆస్పరి, చిప్పగిరి, పత్తికొండ, మద్దికెర, తుగ్గలి, ఎమ్మిగనూరు, నందవరం, గోనేగండ్ల.

నంద్యాల జిల్లా

విస్తీర్ణం : 9,155 చకిమీ

జనాభా : 16.87 లక్షలు

రెవెన్యూ డివిజన్లు : **3** నంద్యాల, డోన్, ఆత్మకూరు

నియోజకవర్గాలు : 6 (పాణ్యంలోని 2 మండలాలు)

నంద్యాల, ఆళ్లగడ్డ, శ్రీశైలం, బనగానపల్లె, డోన్, నందికొట్కూరు, పాణ్యంలోని రెండు మండలాలు.

మండలాలు : 27

నంద్యాల, గోస్పాడు, శిరివెళ్ల, దొర్నిపాడు, ఉయ్యాలవాడ, చాగలమర్రి, రుద్రవరం, మహానంది, ఆళ్లగడ్డ, డోన్, బేతంచర్ల, ప్యాపిలి, బనగానపల్లె, అవుకు, కోవెలకుంట్ల, సంజామల, కొలిమిగుండ్ల, బండి ఆత్మకూరు, శ్రీశైలం, ఆత్మకూరు, వెలుగోడు, నందికొట్కూరు, పగిడ్యాల, జూపాడుబంగ్లా, కొత్తపల్లి, పాములపాడు, మిడుతూరు, పాణ్యం, గడివేముల.

చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న గౌరుచరిత, వెంకట్‌రెడ్డి, జయసూర్య

చంద్రబాబును కలిసిన గౌరుదంపతులు

ప్రజాశక్తి -కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో ఉమ్మడి కూటమి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌరు చరిత రెడ్డి , టీడీపీ సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి గౌరు వెంకటరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సోమవారం విజయవాడలో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిశారు.

మంత్రి భరత్‌కు గౌరు దంపతుల శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్ర మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి కర్నూలుకు వచ్చిన పరిశ్రమలు వాణిజ్యం,ఫుడ్ ప్రాసేసింగ్ మంత్రి టిజి. భరత్‌ని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి , టిడిపి సీనియర్ నాయకులు నందికొట్కూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి గౌరు వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ , యశ్వంత్ రెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు సిఎం కావడంతో సంబరాలు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం దొడ్డి పాడు గ్రామానికి చెందిన పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి ఆదేశాలకు మేరకు ముస్లిం మైనార్టీ నాయకుడు దొడ్డిపాడు మెహబూబ్‌బాష ఆధ్వర్యంలో ఘనంగా కేక్ కటింగ్‌తో సంబరాలు నిర్వహించారు. కార్యకర్తలు రవి,వెంకటేష్, మెహబూబ్‌బాషా, ధనుంజయ, రామకృష్ణ, ఈశ్వర్‌రెడ్డి, రాజీవ్, మాసుమ్, శుకూర్, అబ్బీరెడ్డి, రామకృష్ణారెడ్డి, పెద్దటేకూరు వెంకటప్ప, నాగరాజు, కాసీం కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి పెద్దపీట

టిడిపి మండల కన్వీనర్ గోవింద రెడ్డి

రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వస్తుందని తెలుగుదేశం పార్టీ ఓర్వకల్ మండల కన్వీనర్ గోవిందరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఏదైతే తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పనిసరిగా అమలు చేసి ప్రజల ఆశీస్సులను మరోసారి పొందుదామని పేర్కొన్నారు. ప్రజలకు ఇలాంటి ఇబ్బంది లేకుండా మెరుగైన పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ఎమ్మెల్యే గౌరుచరితను కలిసిన జయరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెని సిఇఒ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితను మంగళవారం జయరాజ్ ఇస్పాత్ స్టీల్‌కంపెనీ సిఇఒ సురేశ్‌కుమార్ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరుచరిత జయరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీ నిర్మాణపు పనులపై సిఇఒను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలోని నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఆమె కోరారు.

పాణ్యం నుంచి రెండు సార్లు...

- మొత్తం మూడు సార్లు ఎమ్మెల్యేగా గౌరు చరిత - రెండు జిల్లాల్లో పాణ్యం నియోజకవర్గం

ఒకే నియోజకవర్గం రెండు జిల్లాల్లోనూ భాగాలుగా విడిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజనలో సగం కర్నూలు జిల్లాలో, సగం నంద్యాల జిల్లాల పరిధిలోకి వెళ్లింది. పాణ్యం నియోజకవర్గంలో కల్లూరు, ఓర్వకల్లు, గడివేముల, పాణ్యం మండలాలు ఉన్నాయి. నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక గ్రామం, ఆత్మకూరులో 13 గ్రామలు ఉన్న గడివేముల మండలం పునర్విభజనలో పాణ్యం నియోజకవర్గంలో చేరాయి. ఓర్వకల్లు మండలంలో 2 గ్రామాలు, కోడుమూరు నియోజకవర్గంలో, 18 గ్రామాలు నందికొట్కూరు నియోజకవర్గంలో ఉండేవి. పునర్విభజన తరువాత ఓర్వకల్లు మండలం మొత్తం పాణ్యం నియోజక వర్గంలో చేరింది. కర్నూలు మండలం నుంచి ఒక గ్రామం, కోడుమూరు నియోజకవర్గం నుంచి గ్రామాలు కలిసి కల్లూరు మండలంగా ఏర్పడ్డాయి. ఆ మండలం మొత్తం ఈ నియోజకవర్గంలో చేరింది. తాజాగా చేపట్టిన జిల్లాల పునర్విభజనలో భాగంగా కర్నూలు జిల్లాలోకి కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, నంద్యాల జిల్లాలోకి పాణ్యం, గడివేముల మండలాలు చేరాయి.

ప్రజాశక్తి- కర్నూలు ప్రతినిధి

గౌరు చరితా రెడ్డి కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి 2004లో నందికొట్కూరు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బైరెడ్డి రాజశేఖరరెడ్డిపై 13,488 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యారు. గౌరు చరితా రెడ్డి మొత్తం మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2024 ఎన్నికల్లో పాణ్యం నియోజకవర్గంలో వైసిపి అభ్యర్థి కాటసాని రాంభూపాల్ రెడ్డిపై టిడిపి అభ్యర్థి గౌరుచరిత రెడ్డి 40,591 మెజారిటీతో విజయం సాధించారు. సిపిఎం అభ్యర్థి 3,081 ఓట్లతో మూడో స్థానాన్ని దక్కించుకున్నారు. పాణ్యం 2019 ఎన్నికల్లో టిడిపి తరపున పోటీ చేసిన గౌరు చరితారెడ్డి మీద 43,857 ఓట్ల మెజార్టీతో వైసిపి నుంచి కాటసాని గెలుపొందారు. 2014 ఎన్నికల్లో వైసిపి తరపున గౌరు చరితారెడ్డి, టిడిపి తరపున ఏరాసు ప్రతాప్ రెడ్డి, స్వతంత్ర అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి బరిలో నిలవగా కాటసాని మీద 11,647 ఓట్ల మెజార్టీతో గౌరు చరితారెడ్డి గెలిచారు. 2009 ఎన్నికల్లో కాటసాని విజయం సాధించారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఓడిపోయారు. ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసిన విష్ణువర్ధనరెడ్డి మూడో స్థానంతో సరిపెట్టుకున్నారు. 1993లో ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి కోసం కాటసాని రాంభూపాల్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేశారు. ఆ తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కోట్ల గెలుపొందారు. కోట్ల రెండు సార్లు ఎమ్మిగనూరులో, ఒక సారి డోన్‌లో గెలిచారు. ముఖ్యమంత్రిగా, రాష్ట్ర మంత్రిగా, కేంద్ర మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గంలో అయ్యపురెడ్డి రెండు సార్లు గెలిచారు. ఆయన మరో సారి నందికొట్కూరు, ఇంకో సారి మిడుతూరులో నెగ్గారు. పాణ్యంలో ఒక సారి కాంగ్రెస్ తరపున అయ్యపురెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒక సారి ఎంపిగా గెలిచారు. ప్రతిపక్ష నేతగా, మంత్రిగా కూడా పని చేశారు. 1983లో పాణ్యంలో టిడిపి తరపున గెలిచిన చల్లా రామకృష్ణారెడ్డి, 1999, 2004లో కాంగ్రెస్ తరపున కోయిలకుంట్లలో గెలుపొందారు.

సంవత్సరం	గెలిచిన అభ్యర్థి	సమీప ప్రత్యర్థి	మెజార్టీ
2024	గౌరు చరితా రెడ్డి (టిడిపి)	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(వైసిపి)	40,591
2019	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(వైసిపి)	గౌరు చరితారెడ్డి(టిడిపి)	43,857
2014	గౌరు చరితారెడ్డి(వైసిపి)	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(స్వతంత్ర)	11,647
2009	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి(టిడిపి)	8,914
2004	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బి పార్థసారథి రెడ్డి(టిడిపి)	3,582
1999	బి పార్థసారథి రెడ్డి(టిడిపి)	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	21,246
1994	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	కె చంద్రశేఖర రెడ్డి(టిడిపి)	37,389
1993(ఉ.ఎ)	కోట్ల విజయభాస్కర్‌రెడ్డి(కాంగ్రెస్)	రేణుకా చౌదరి(టిడిపి)	31,608
1989	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(కాంగ్రెస్)	బి సత్యనారాయణ రెడ్డి(టిడిపి)	15,017
1985	కాటసాని రాంభూపాల్‌రెడ్డి(ఐ.కాంగ్రెస్)	బి సత్యనారాయణ రెడ్డి(టిడిపి)	4,059
1983	చల్లా రామకృష్ణారెడ్డి(టిడిపి)	ఎంబి రెడ్డి (కాంగ్రెస్)	5,705
1978	ఇ అయ్యపురెడ్డి(జనతా)	ఎం బలరామిరెడ్డి(ఐ.కాంగ్రెస్)	8,749
1972	ఇ అయ్యపురెడ్డి(కాంగ్రెస్)	-- ఏకగ్రీవం --	--
1967	వెంకటరెడ్డి(స్వతంత్ర)	ఇ అయ్యపురెడ్డి(కాంగ్రెస్)	1,584

గౌరు దంపతులకు ఘన సన్మానం

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించిన గౌరు చరిత రెడ్డికి, గౌరు వెంకటరెడ్డికి గజమాలలు, పుష్పగుచ్ఛాలు ఇచ్చి, కేకులు కట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ అధికారులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు కలెక్టరేట్ : గౌరు చరితారెడ్డిని టిడిపి ఓర్వకల్లు మండల నాయకులు, కార్యకర్తలు కలిసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డిని పూలమాలలతో సన్మానించారు. టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా సంక్షేమ పరిపాలనకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. నన్నూరు నుంచి టిడిపి నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, ఖాజామియ్యా, విజయుడు, అయ్యన్న, పూడిచర్ల నుంచి రాజన్న, పాలకొల్లు సుధాకర్ రెడ్డి, గుట్టపాడు మోహన్ రెడ్డి కలిసి ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు.

గౌరు దంపతులను సన్మానిస్తున్న పల్లె ప్రభాకర్ రెడ్డి, రామన్ గౌడ్, రవి ప్రకాష్ గౌడ్, మహేష్ గౌడ్, విజయ్ కుమార్, మస్తాన్ నాయుడు

విద్యార్థులకు కిట్లను పంపిణీ చేస్తున్న గౌరుచరిత

విద్యా రంగానికి పెద్దపీట వేస్తాం

- ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి

ప్రజాశక్తి- కర్నూలు కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే గౌరుచరితరెడ్డి అన్నారు. ఓర్వకల్ మండలం నన్నూరులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు విద్యా కానుక కిట్లనుపంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రణేష్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గౌరుచరిత, తహశీల్దార్ నటరాజన్, ఎంపిడిఒ డి మల్లేశ్వరి, ఎంఇఒ ఓంకార్ యాదవ్, టిడిపి మండల కన్వీనర్ గోవిందరెడ్డి, టిడిపి నాయకులు విశ్వేశ్వర్‌రెడ్డి, మోహన్ రెడ్డి పాల్గొన్నారు. విద్యార్థులకు ఎమ్మెల్యే కిట్లను పంపిణీ చేసిన అనంతరం పాఠశాలలో మొక్కల నాటారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని బావి భారత పౌరులుగా మారాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామన్నారు. మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎమ్మెల్యే కోరారు. టిడిపి నాయకులు కాజనీయా, విజయుడు పాల్గొన్నారు.

కేటాయింపుల్లోనే పరిశ్రమలు

కేటాయింపుల్లోనే పరిశ్రమలు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

పాణ్యం నియోజకవర్గ పరిధిలో ఓర్వకల్లు పరిసరాల్లో వేలాది ఎకరాల భూములను ఎపిఐఐసి సేకరించింది. ఓర్వకల్లు మండల పరిధిలో సుమారుగా 11 గ్రామాల్లో 7,227 ఎకరాల భూములను సేకరించారు. ఆ పరిశ్రమలు కేవలం కేటాయింపులకే పరిమితమయ్యాయి. ఏళ్లు గడుస్తున్నా పరిశ్రమల ఏర్పాటుకు అడుగులు ముందుకు పడటం లేదు. సేకరించిన భూముల్లో 7,182.67 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో 2016లో జయరాజ్ ఇస్పాత్ స్టీల్ ఫ్యాక్టరీ కోసం 413.19 ఎకరాలను కేటాయించారు. బ్రాహ్మణపల్లె వద్ద 43.93 ఎకరాల్లో ఎంఎస్ఎం పార్క్ పేరుతో భూములను కేటాయించారు. ఇక్కడ మౌలిక వసతుల కల్పన పేరుతో రహదార్ల నిర్మాణం, సిసి డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. ఇక్కడ 9 మంది మాత్రమే పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు కంపెనీల పేరుతో రిజిస్ట్రేషన్లు చేయించారు. గుట్టపాడు వద్ద 1,081 ఎకరాలు, కన్న మడకల వద్ద 213 ఎకరాలు, కొమరోలు వద్ద 1,557 ఎకరాలు, మిదివేముల వద్ద 1,564 ఎకరాలు, ఎన్ కొంతల పాడు వద్ద 95.98 ఎకరాలు, ఓర్వకల్లు వద్ద 35.62 ఎకరాలు, పాలకొలను గ్రామంలో 241.12 ఎకరాలు, పూడ్చెర్ల వద్ద 284 ఎకరాలు, సోమయాజుల పల్లె వద్ద 1,129 ఎకరాలు, ఉప్పలపాడు వద్ద 757 ఎకరాల చొప్పున మొత్తం ఆయా గ్రామాల శివార్లలో భూములను పరిశ్రమల పేరుతో సేకరించి పెట్టారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాను పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని చెప్పారు. ఓర్వకల్లులో మెగా ఇండస్ట్రియల్ హబ్‌కు వేలాది ఎకరాలను కేటాయించారు. పంటలు పండే భూములను రైతుల నుంచి తీసకున్న అప్పటి సర్కార్ పారిశ్రామిక వేత్తల నుంచి పరిశ్రమలను స్థాపించటంలో చొరవచూపలేక పోయిందన్న విమర్శలను మూటగట్టుకుంది. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌కు 2016 ఆగస్టు 17న, 2018లో జైరాజ్ ఇస్పాత్ స్టీల్ కంపెనీకి ఓర్వకల్లు సమీపంలో అప్పటి సిఎం చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. ఇది 2,989 కోట్లతో ఏర్పాటవుతుందని, 2019లో భూములను కంపెనీల పేరిట రిజిస్ట్రేషన్ చేశారు. ప్రస్తుతం ఈ కంపెనీ పనులను ప్రారంభించింది. ఇది పూర్తయితే ఆరు వేల మందికి ఉపాధి కలగనుంది. ఓర్వకల్ ఇండస్ట్రియల్ హబ్‌కు దాదాపుగా 13 వేల ఎకరాల భూమిని కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ మౌలిక వసతుల కల్పన సంస్థ వాటిని సేకరించింది. అయితే ఆయా గ్రామాల్లో రోడ్లు, విద్యుత్, నీరు ఇతర సదుపాయాలను కల్పించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు పెట్టుబడులు పెట్టేలా ప్రభుత్వం ఆకర్షించాలి. వైసిపి ప్రభుత్వం వచ్చాకా బ్రాహ్మణపల్లె వద్ద రూ.10 కోట్లతో బ్రాహ్మణపల్లి దగ్గర రోడ్లు, డ్రయినేజి, విద్యుత్ లైన్ పనులు చేపట్టారు. ముచ్చుమర్రి ఎత్తిపోతల నుంచి నీటిని సరఫరా చేస్తామని చెప్పినా తరువాత దానిపై శ్రద్ధ పెట్టలేదు. ఓర్వకల్లు వద్ద ఓ రిజర్వాయర్, తగండెంచ వద్ద మరో రిజర్వాయర్‌ను నిర్మించి అక్కడి నుంచి సమీప గ్రామాల పరిశ్రమలకు సరఫరా చేయాలని నిర్ణయించారు. ఇందు కోసం రూ.450 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ప్రస్తుతం టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో పాటు కర్నూలు ఎమ్మెల్యేగా గెలుపొందిన టిజి భరత్‌కు పరిశ్రమల శాఖ కేటాయించడంతో ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ మళ్లీ వైభవాన్ని సంతరించుకుని పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని జిల్లా వాసులు ఆశతో ఎదురుచూస్తున్నారు.

వైసిపి పాలన ప్రజలకు నచ్చలేదు

- కూటమిని 164 సీట్లతో గెలిపించారు - ప్రజాశక్తితో మాండ్ర శివానందరెడ్డి

ప్రజాశక్తి-నందికొట్కూరు

ఇది ప్రజల తీర్పు.. ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన నచ్చలేదని టిడిపి నంద్యాల పార్లమెంటు అధ్యక్షులు మాండ్ర శివానందరెడ్డి అన్నారు. టిడిపి ఘనవిజయం పట్ల ప్రజాశక్తితో ఆయన మాట్లాడారు. ఆయన మాటల్లో.... జగన్మోహన్ రెడ్డి విధ్వంస పాలన, చంద్రబాబు నాయుడు అరెస్ట్, టిడిపి కార్యకర్తలు, నాయకులపైన దాడులు ప్రజలకు నచ్చలేదు. అభివృద్ధి చేస్తారని వైసిపికి ప్రజలు అధికారం ఇచ్చారు. అభివృద్ధిని పక్కన పెట్టి విధ్వంస పాలన చేయడం వలన ప్రజలు విరక్తి చెందారు. అమరావతి నిర్మాణానికి రైతులు దాదాపు 33 వేల ఎకరాల భూమిని ఎంతో ఆశతో వారి జీవితాలు బాగుపడతాయని ఇచ్చారు. దానివల్ల వారి జీవితాలు బాగుపడతాయి అనుకుంటే అటువంటి రాజధానిని నాశనం చేశారు. నంద్యాల, కర్నూలులలో టిడిపి పాలనలో వీకర్ సెక్షన్స్ కోసం గృహ నిర్మాణాలు పూర్తి చేస్తే వాటిని గత ఐదేళ్ల నుండి ఖాళీగా పెట్టారే కానీ ప్రజలకు ఇవ్వలేదు. ఇటువంటి విధ్వంస పాలన, కక్ష సాధింపు చర్యలు ప్రజలకు నచ్చలేదు. దీంతోపాటు కక్షసాధింపు కూడా ఓడిపోవడానికి కారణం. అవినీతి విపరీతంగా పెరిగిపోయింది. లిక్కర్ పాలసీ, ఇసుక, మైనింగ్‌లలో అవినీతి పెరిగిపోయింది. దీనిపై టాక్స్‌లను సామాన్య ప్రజలే కట్టారు. నిత్యవసర వస్తువుల ధరలు పెరగడం. ప్రజలకు నచ్చలేదు. 151 సీట్లు గెలుచుకున్న వైసిపి సరైన పాలన, రాష్ట్ర అభివృద్ధి చేసి ఉంటే కొన్ని సీట్లు అయినా గెలిచేవారు. బటన్ నొక్కి ట్రాన్స్‌పర్లు చేశాను వాళ్ళందరూ రుణపడి ఉంటారని అనుకోవడం వల్లనే 40 శాతం ఓట్లు వైసిపికి వచ్చాయి. ఉద్యోగులలో వ్యతిరేకత కూడా ఓటమికి కారణమని చెప్పవచ్చు.

నందికొట్కూరు నియోజకవర్గం లో ఎస్ఆర్‌బిసి, తెలుగు గంగ నుండి కృష్ణాజిల్లాలు ఎక్కడికో పంపుతున్నారు. రైతులకు డైరెక్ట్ ఇరిగేషన్ లిఫ్ట్ లేకుండా పోయింది. రైతంగానికి కావాల్సిన లిఫ్ట్ స్కీం ఏర్పాటు చేస్తాం. సాగునీటిని అందిస్తాం. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. తంగడంచ జైన్ ఇరిగేషన్ లాంటి కంపెనీలను పెట్టడానికి అవకాశం ఉంది. అక్కడ కంపెనీలు పెట్టేందుకు దాదాపు 19 వందల ఎకరాల భూమి ఉంది. కంపెనీలను ఏర్పాటు చేస్తే యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. తంగడంచ ఫుడ్ పార్క్, మెగా ఫుడ్ పార్క్, సీడ్ హబ్ కోసం స్థలం కేటాయించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దాదాపు రూ.10 లక్షల కోట్ల చేశారు. దీంతో అప్పులు ఇచ్చేవారు కూడా ఎవరు లేరు. రెవెన్యూను పెంచి సూపర్ సిక్స్ పథకాలను చంద్రబాబు నాయుడు అమలు చేస్తారు. కొంత సమయం పడుతుంది. ముస్లిం మైనార్టీలకు చంద్రబాబు నాయుడు నాలుగు శాతం రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేస్తామని అన్నారు. ఆ దిశగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పని చేస్తుంది.అభివృద్ధి చేయడానికి రాజకీయాల్లోకి వచ్చాం. ఎలాంటి స్వలాభ పేక్ష లేకుండా నిరంతరం ప్రజల కోసం వారి అభివృద్ధి కోసం కృషి చేస్తాం.

రాష్ట్రంలో ఆరో విమానాశ్రయం

- జిల్లా వాసులకు విమానయానం

- ప్రస్తుతం 3 విమాన సర్వీసులు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాష్ట్రంలోని ఆరో విమానాశ్రయంగా ఓర్వకల్లు విమానాశ్రయం చోటు దక్కించుకుంది. కర్నూలు జిల్లాలోని విమానాశ్రయం ఓర్వకల్లు వద్ద ఉంది. ఇది జాతీయ రహదారి 40 (కర్నూలు-నంద్యాల్ హైవే)కు తూర్పు వైపున, కర్నూలు నుండి 18 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్ లిమిటెడ్ (గతంలో భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్), నిర్మించింది. మారుమూల ప్రాంతాలకు రాకపోకలను మెరుగుపరిచేందుకు తక్కువ ఖర్చుతో కూడిన విమానాశ్రయాల అభివృద్ధి కోసం 2013లో కేంద్ర ప్రభుత్వం గుర్తించిన 50 స్థానాల్లో కర్నూలు ఒకటి. ఈ విమానాశ్రయం 639 ఎకరాలకు పైగా విస్తరించి ఉంది. 456 ఎకరాలు పుడిచర్ల గ్రామం కింద, 115 ఎకరాలు ఓర్వకల్లు గ్రామం కింద, 67 ఎకరాలు కన్నమడకల గ్రామం కింద ఉన్నాయి. 2016లో కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఓర్వకల్లు విమానాశ్రయానికి ఆమోదముద్ర వేసింది. 2017లో టిడిపి ప్రభుత్వం భూసేకరణ ఉత్తర్వులు జారీ చేసింది. రూ.120 కోట్లతో నిర్మాణ పనులకు 2017 జూన్‌లో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేశారు. 2018 డిసెంబర్‌లో రన్‌వే నిర్మాణ పనులను చంద్రబాబు ప్రారంభించారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం విమానాశ్రయ నిర్మాణ పనులపై దృష్టిసారించింది. 2021 మార్చి 25న విమానాశ్రయాన్ని సీఎం జగన్ మోహన్ రెడ్డి జాతికి అంకితం చేశారు. ఈ విమానాశ్రయానికి ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి విమానాశ్రయంగా జగన్ నామకరణం చేశారు. 28న జిల్లా నుంచి విమానయానం ప్రారంభమైంది. ఇండిగో కర్నూలు నుండి బెంగళూరు, విశాఖపట్నం, చెన్నై నగరాలకు విమాన సేవలు ప్రారంభించింది. ఆర్‌సిఎస్ ఉడాన్ పథకం కింద ఇండిగో విమానయాన సంస్థ ఓర్వకల్ విమానాశ్రయం నుంచి తొలిదశలో బెంగళూరు, విశాఖపట్నం మరియు చెన్నై నగరాలకు రెండేళ్ల పాటు సర్వీసులు నడపటానికి ఒప్పందం కుదుర్చుకుంది. తొలి విమానం మార్చి 28న ఉదయం 9.05 గంటలకు బెంగళూరు నుండి బయలుదేరి ఉదయం 10.10 గంటలకు కర్నూలు చేరుకుంది. షెడ్యూల్ ప్రకారం, ఇండిగో ఎయిర్ లైన్స్ ప్రతి సోమ, బుధ, శుక్ర, ఆదివారాల్లో ఉదయం 9.05 గంటలకు బెంగళూరు నుండి బయలుదేరి ఉదయం 10.10 గంటలకు కర్నూలు చేరుకుంటుంది. ఇదే ఫ్లైట్ అవే రోజుల్లో మధ్యాహ్నం 3.15 గంటలకు కర్నూలు నుండి బయలుదేరి సాయంత్రం 4.25 గంటలకు రిటర్న్ బెంగళూరు చేరుకుంటుంది. మరో మార్గంలో, ప్రతి సోమవారం, బుధవారం, శుక్రవారం మరియు ఆదివారం ఉదయం 10.30 గంటలకు కర్నూలు నుండి బయలుదేరి మధ్యాహ్నం 12.40 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. అదే రోజు మధ్యాహ్నం 1 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2.55 గంటలకు కర్నూలు చేరుకుంటుంది. చెన్నై వైపు విమానాలు మంగళవారం, గురు, శని, ఆదివారాల్లో మధ్యాహ్నం 2.50 గంటలకు బయలుదేరి సాయంత్రం 4.10 గంటలకు కర్నూలు చేరుకుంటాయి. అదే రోజున రైలు కర్నూలు నుండి సాయంత్రం 4.30 గంటలకు బయలుదేరి సాయంత్రం 5.50 గంటలకు చెన్నై చేరుకుంటుంది.

టిడిపికి పూర్వవైభవం తీసుకొచ్చాం...

- టిడిపి కల్లూరు మండల అధ్యక్షులు రామాంజనేయులు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

టిడిపికి పూర్వవైభవం తీసుకొచ్చామని టిడిపి కల్లూరు మండల అధ్యక్షులు డి.రామాంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుంచి కల్లూరు మండలంలో అన్ని స్థానిక సంస్థలలో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకుంటూ ఎంపిపి, జడ్‌పిటిసి, పదవులను చేజిక్కించుకునేది. అలాంటి తెలుగుదేశం పార్టీ 2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పాల్గొనకుండా దూరంగా ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు ఎవరూ కూడా పోటీ చేయలేదన్నారు.

స్వచ్ఛందంగా పోటీ చేసిన అభ్యర్థులు గట్టి పోటీనిస్తూ వైసిపి దౌర్జన్యాలను ఎండకడుతూ ఎన్నికలలో తలపడ్డారు. కానీ ఎక్కడా కూడా వైసిపికి పదవులు లభించలేదు. ఈ పరిస్థితి భవిష్యత్తులోనూ కొనసాగుతుందని వైసిపి నాయకులు రొమ్ము విరిచి చెప్పేవారు కానీ తెలుగుదేశం పార్టీకి కల్లూరు మండలం కంచుకోట అనీ ప్రజలు నిరూపించారు. 1985 నుంచి జరిగిన స్థానిక ఎన్నికలలో టిడిపి అత్యధిక స్థానాలు గెలుచుకునేది. ఆ చరిత్రను 2024 సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు మరోసారి నిరూపించారు. కల్లూరు మండలం టిడిపికి కంచుకోట అని ప్రజలు సంబరాలు చేసుకున్నారు. కల్లూరు రూరల్ అర్బన్ ప్రాంతాలలో టిడిపికి గట్టిపట్టు లభించిందని చెప్పవచ్చు. భవిష్యత్తులోనూ వచ్చే సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలలో టిడిపి హవాచాటుతుంది.

గౌరు చరితకు కురువ సంఘం శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కర్నూలు జిల్లాపరిషత్

పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్నికైన గౌరుచరితను కర్నూలు జిల్లా కురువ సంఘం నేతలు ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంకె.రంగస్వామి, జిల్లా ఉపాధ్యక్షులు పెద్దపాడు ధనుంజయ, జిల్లా కోశాధికారి కెసి.నాగన్న, జిల్లా నాయకులు బిసి. తిరుపాలు, పెద్దపాడు పుల్లన్న, నగర అధ్యక్ష ,కార్యదర్శి తవుడు శ్రీనివాసులు, బి.రామకృష్ణ, హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

గౌరు దంపతులను అభినందిస్తున్న కురువ సంఘం నాయకులు

గౌరు దంపతులకు అభినందన వెల్లువ

- శాలువా గజ మాలలు పూల బొకేలతో ఘనసన్మానం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

భారీ మెజారిటీతో గెలుపొందిన కూటమి పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితరెడ్డికి నియోజకవర్గ స్థాయి నేతలు, నాయకులు అధికారులు శాలువా పూల బొకేలతో సత్కరించి స్వీట్లు పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పాణ్యం నియోజకవర్గం కూటమి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన గౌరు చరిత రెడ్డినినియోజకవర్గ స్థాయిలోని టిడిపి, బిజెపి, జనసేన, పార్టీల నాయకులు కార్యకర్తలు గౌరు అభిమానులు భారీ ఎత్తున తరలి వచ్చి గౌరు చరిత వెంకట రెడ్డి దంపతులను, యువనాయకుడు గౌరు జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, భారీ గజ మాలలతో, పూల బొకేలు, స్వీట్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

గజమాలతో సన్మానిస్తున్న సర్పంచి షహారాబి